# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.11-03-2026 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 28-02-2026.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/665- ది.10-02-2026 మంగళవారం నాడు జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు తీర్మానము

**&**

ది.21-02-2026 శనివారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/666- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/667- విజయవాడ నగర పాలక సంస్థలో మొత్తం 17 సూపరింటెండెంట్ పోస్టులు మంజూరు కాబడియున్నవి. సదరు కేడర్ నందు ప్రస్తుతం 16 మంది సూపరింటెండెంటులు పనిచేయుచున్నారు. పదోన్నతి/పదవీ విరమణ కారణముగా ప్రస్తుత 2025-2026 ప్యానల్ సంవత్సరములో అనగా 3 ఖాళీలు ఏర్పడనున్నవి సదరు పోస్టులను ఫిడరు క్యాటగిరి అయిన సీనియర్ అసిస్టెంట్లు నుండి ప్రమోషన్ ద్వారా మాత్రమే భర్తీ చేయవలసియున్నది. సదరు సూపరింటెండెంట్ పోస్టులు రూ.44570-127480 (RPS-2022), రూ.28940-78910 (RPS-2015) పే స్కేల్స్ నందు కలవు.

G.O.Ms.No.366 MA of Housing, Municipal Administration and Urban Development Department Dt.17.04.1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో పదోన్నతి పై భర్తీ చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం అవసరమైయున్నది.

17 సూపరింటెండెంట్ పోస్టులకు గాను రూల్ అఫ్ రిజర్వేషన్ ననుసరించి, SC @ 15% ప్రకారము 3 అభ్యర్థులు, ST @ 6% ప్రకారము 1 అభ్యర్థి మరియు PHC @ 4% ప్రకారము 1 అభ్యర్థి ఉన్నట్లయితే అడక్వసి సరిపోవును. ప్రస్తుతం పనిచేయుచున్న 16 మంది సూపరింటెండెంట్ లలో 3 SCలు, 3 STలు పనిచేయుచున్నారు. కనుక SC, ST అడక్వసి సరిపోయినది. PHC కోటా క్రింద ఒక అభ్యర్థికి పదోన్నతి కల్పించుటకు, రోస్టర్ పాయింట్ నెం.86 వద్ద మాత్రమే అవకాశం కలదు. ప్రస్తుతం రోస్టర్ పాయింట్ నెం.79 నుండి పదోన్నతులు కల్పించవలసి ఉంది.

ప్రస్తుతం 2025-2026 ప్యానల్ సంవత్సరములో పదవీ విరమణ వలన 3 పోస్టుల ఖాళీలు ఏర్పడనున్నవి, సదరు పోస్టులను రోస్టర్ పాయింట్ నెం.79 నుండి పూరించవలసియున్నది.

సీనియర్ అసిస్టెంట్లు మరియు సూపరింటెండెంట్ క్యాడరులలో ప్రమోషన్ అమలు చేయుటకు గాను విద్యార్హతల విషయమై ఉద్యోగుల మధ్య వివాదము నెలకొనగా ప్రభుత్వము వారిని వివరణ కోరగా వారు వారి మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది.10.07.2020 (1st Memo) నందు వి.యం.సి వారికి ప్రత్యేకమైన సర్వీసు రూల్స్ లేనందున జి.హెచ్.యం.సి. రూల్స్ ను వి.యం.సి. వారు అనుసరించవలసినదిగా వివరణ ఇచ్చియున్నారు. తదుపరి ప్రభుత్వము వారు మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది:01.10.2021 (2nd Memo) నందు ఎ.పి.స్టేట్ అండ్ సబార్డినెట్ సర్వీసు రూల్స్

మరియు ఎ.పి.మినిస్టీరియల్ సర్వీసు రూల్సును జి.ఓ.ఎం.ఎస్. నెం.135 GA(Ser.B) డిపార్టుమెంటు ది.12.05.2014 ననుసరించవలసినదిగా సూచించినారు. సదరు 2వ ప్రభుత్వ మెమోపై కొంతమంది డిగ్రీ అర్హత కలిగిన ఉద్యోగులు గౌరవ హైకోర్టు నందు WP No.25941/2021 దాఖలు చేయగా, ది.16.12.2021న గౌరవ హై కోర్టు వారు సదరు మెమో అమలు 4 వారాలపాటు నిలుపుదల చేయుచు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి, తదుపరి సదరు మధ్యంతర ఉత్తర్వులను తదుపరి ఉత్తర్వులు జారీ చేయువరకు పొడిగించినారు.

అందుపై ప్రభుత్వము వారిని ది.14.07.2023 తేదిగా గల లేఖ ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయు విషయమై ఉత్తర్వులు కోరడమైనది. అందుపై ప్రభుత్వము వారు మెమో నెం.959389/MA&UD/D/2019, Dt.06.03.2024 నందు గతములో ప్రభుత్వము వారి మెమో నెం.F.MAU01-MUNA/517/2019-D/2019, ది.10.07.2020 (1st Memo) ననుసరించి గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన వారికీ GHMC నిబంధనల ప్రకారము మరియు జి.ఓ.ఎం.ఎస్. నెం.32 MA & UD(M1) డిపార్టుమెంటు, తేది: 23-02-2015 ననుసరించి పదోన్నతులు అమలు చేయుటకు అనుమతిస్తూ, పదోన్నతి పొందు వారి నుండి ప్రస్తుతం గౌరవ హైకోర్టు నందు గల W.P.No.25291/2021, W.P.No.24110/2021 మరియు పై సబ్జెక్టునకు సంబంధించి దాఖలు కాబడు ఏ ఇతర Writ Petitions నందు వెలువడు తుది ఉత్తర్వులకు లోబడి అఫిడవిట్/అండర్ టేకింగ్ పొంది అమలు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు ఉత్తర్వుల ప్రకారము సినియారిటి లిస్టు నందు డిగ్రీ పూర్తి చేయని వారు సీనియర్ అసిస్టెంట్ మరియు ఆపై కేడర్ పదోన్నతికి అర్హులు కారు. కనుక ఫైనల్ సీనియారిటీ లిస్టు ప్రకారము ఈ ప్యానల్ సంవత్సరము నందు పదవి విరమణ /పదోన్నతుల కారణముగా ఏర్పడు 3 ఖాళీలందు సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకు గాను దిగువ పేర్కొన్న అర్హత గల అభ్యర్థుల ప్యానల్ ను ప్రతిపాదించడమైనది.

| Sl. No. | HRMS ID | Name of the employee | Present place of working | Date of Birth | Date of Appointment in the Service | Date of joining as Senior Assistant | Caste & Group | Educational qualification | Whether passed Account Test or not | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 0561597 | Ch.Suryam | U3, UCD Section | 20/09/1964 | 30/12/1991 | 30-08-2014 | OC | B.Com | Not passed | **NOT ELIGIBLE** Sr.Asst. Promotion was given 45 years crossed. Account test was not passed. Hence, he is not eligible for getting promotion as Superintendent. |
| 2 | 2944051 | V.Izak Lenin | U1, UCD Section | 22/02/1974 | 11-08-1995 | 15-07-2020 | SC Mala Group -III | Intermediate | Passed Paper-I & II | **NOT ELIGIBLE** Not qualified for promotion as he has not having requisite educational qualifications. |
| 3 | 2944220 | M. Madhuri | N3, Estate Section | 25/01/1977 | 06-10-1995 | 09-09-2019 | SC Madiga Group -II | BA & MA | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 4 | 2944388 | K.Vinay Kumar | N1, Estate Section | 01/06/1975 | 30-11-1995 | 07-09-2019 | BC-C | BA | Passed Paper-I & II, Passed Subordinate Officers Paper-I (8) & II (10) | **ELIGIBLE** |
| 5 | 2945426 | B.Srinivasa Rao | C5, Establishment Section | 20/11/1964 | 25-01-1996 | 16-09-2019 | SC Relli Group -I | B.Com | Passed Paper- I only | **NOT ELIGIBLE** Not Qualified as he is not completed Paper-II of Employees Local Body Test |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 | 2944054 | B.Uday Bhaskar | F2, PH Section | 30/01/1978 | 23-02-1996 | 07-09-2019 | OC | B.Com passed on 02-2024 | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 7 | 2944389 | K.Surendra Kumar | G1, TP Section & Census Cell i/c | 15/01/1968 | 23-02-1996 | 07-09-2019 | SC Mala Group -III | Intermediate | Passed Paper-I & II | **NOT ELIGIBLE** Not qualified for promotion as he has not having requisite educational qualifications. |
| 8 | 2944059 | K.Mahadeva Sarma | L2, Legal Cell | 27/08/1976 | 05-06-1996 | 07-09-2019 | OC | BA | Passed Paper-I & II | **ELIGIBLE** |
| 9 | 2944060 | Sayyad Mahaboob | C1, Establishment Section | 16/04/1975 | 05-06-1996 | 07-09-2019 | OC | B.Com | Passed Paper-I & II | **ELIGIBLE** |

గవర్నమెంటు మెమో నందు పేర్కొనిన విధముగా జాబితా క్రమసంఖ్య 3,4,6,8 & 9 వారికి పదోన్నతులు పొందుటకు అర్హత కల్గియున్నారు. మరియు పై పేర్కొన్న గౌరవ హైకోర్ట్ నందు గల W.P.లు మరియు పై సబ్జెక్టునకు సంబంధించి దాఖలు కాబడు ఏ ఇతర Writ Petitions నందు వెలువడు తుది ఉత్తర్వులకు లోబడి అఫిడవిట్/అండర్ టేకింగ్ పొంది ఆయా ఖాళీలు ఏర్పడినపుడు పై ప్యానల్ నందు పెర్కొన్నవారిలో క్రమసంఖ్య 3,4,6,8 & 9 వారు మాత్రమే అర్హులైనందున వారికి పదోన్నతులు అమలు చేయుటకు గాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి1 - 38970/93,E.No.19611)

4/668- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో కౌన్సిల్ వారి తీర్మానము నెంబరు MC/2024-2025/421,Dt:29-11-2024 నందు నగరములో పారిశుధ్ధ్య నిర్వహణ కొరకు APCOS పారిశుధ్ధ్య కార్మికులలో మరణించిన మరియు అనారోగ్య సమస్యల కారణంగా విధులు నిర్వహించలేని APCOS పారిశుధ్ధ్య వర్కర్ల స్థానములో దరఖాస్తు చేసుకున్న 150 మంది వారసులను PO(UCD) వారి ద్వారా DWCUA/CMEY స్వయం సహాయక సంఘాలుగా రూపొదించి ఒక సంవత్సర కాలము పాటు ఒక్కొక్కరికి నెలకు వేతనం రూ.21,000/- + యాజమాన్యపు వాటాగా ESI 3.25% + EPF 13% =రూ.23,633/-చెల్లించుటకుగాను మరియు సంవత్సరానికి అగు ఖర్చు రూ.4.40 కోట్లు రూపాయలను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు.

సదరు కౌన్సిల్ వారి తీర్మానము ఆధారముగా వివిధ దశలలో సదరు 150 మందిని PO(UCD)వారి ద్వారా స్వయం సహాయక సంఘాలుగా రూపొదించిన వారిని పారిశుధ్ధ్య నిర్వహణకు మూడు సర్కిళ్లలో నియమించడం జరిగినది. సదరు పారిశుధ్ధ్య కార్మికుల కాలపరిమితి ది:31-03-2026 నాటికి ముగియుచున్నది.

నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్ధ్య పనులను నిర్వహించవలసి ఉన్నది. సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ప్రకారం ఇంటి వద్ద ప్రతినిత్యము సేకరించిన చెత్తను తడి మరియు పొడి చెత్తగా విభజించి డంపింగ్ యార్డుకు తరలించవలసి ఉన్నది.

ప్రతి శానిటరీ డివిజన్ యందు ప్రతిరోజు అనారోగ్య సమస్యల వలన మరియు ఇతర వ్యక్తిగత కారణాల చేత 300 నుండి 400 మంది వరకు పారిశుధ్ధ్య కార్మికులు విధులకు హాజరు కావటంలేదు. అదే విధముగా గత సంవత్సరకాలంలో 98మంది పారిశుధ్ధ్య కార్మికులు అరవై సంవత్సరముల వయో కాల పరిమితి అయినందున పదవీవిరమణ పొంది యున్నారు మరియు 48మంది APCOS పారిశుధ్ధ్య వర్కర్లు మరణించియున్నారు. వర్కర్ల కొరత వల్ల డివిజన్లలో పారిశుధ్ధ్య పనులు నిర్వహణ కష్టతరముగా వున్నది.

కావున, పైన పేర్కొనబడిన కారణముల దృష్ట్యా నగరములో మెరుగైన పారిశుధ్ధ్య నిర్వహణకై సదరు 150 మంది పారిశుధ్ధ్య కార్మికులను మరియొక ఒక సంవత్సర కాలము పాటు అనగా ది:01-04-2026 నుండి ది:30-06-2026వరకు ఒక్కొక్కరికి నెలకు వేతనం రూ.21,000/- + యాజమాన్యపు వాటాగా ESI 3.25% + EPF 13% = రూ.23,633/- చెల్లించుటకు

మరియు నెల ఖర్చు రూ.35.45 లక్షలు, మూడు నెలలకు రూ.1.06 కోట్లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న ఈ ఆఫీసు సూచనను చదవటమైనది.
(ఆర్ సి.ఎఫ్ 15-119457/2024)

5/669- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో పని చేయుచున్న అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్లు మరియు పబ్లిక్ హెల్త్ వర్కర్లు - వారి వేతనముల పెంపుదలకు మరియు వారి కోర్కెల పరిష్కారము కొరకు ది.25-06-2025 నుండి 22-07-2025 వరకు గల 28 రోజుల కాలము సమ్మె చేసినారు.

గౌరవ రాష్ట్ర ప్రభుత్వము వారు, G.O.Rt.137, తేది.10-02-2026 గా గల ఉత్తర్వులందు - అర్బన్ లోకల్ బాడీస్ (ULBs) నందు ది.25-06-2025 నుండి 22-07-2025 వరకు గల 28 రోజుల పాటు స్ట్రైక్ లో పాల్గొనిన అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ నాన్ పి.హెచ్. వర్కర్లకు సదరు 28 రోజులను శలవుగా మంజూరు చేయవలసినదిగా తెలిపి, అంతే సమానముగా స్ట్రైక్ లో పాల్గొనిన అవుట్ సోర్సింగ్ మునిసిపల్ వర్కర్లు - శలవు దినములలో వారి విధులను నిర్వహించవలసినదిగా ఆదేశములను జారీచేసినారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగర పాలక సంస్థ నందు ది.25-06-2025 నుండి 22-07-2025 వరకు గల 28 రోజుల పాటు స్ట్రైక్ లో పాల్గొనిన అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ నాన్ పి.హెచ్. వర్కర్లకు వారు స్ట్రైక్ లో పాల్గొనిన రోజులను శలవుగా మంజూరు చేయుటకు మరియు అంతే సమానముగా శలవు దినములలో (పబ్లిక్ హాలిడేస్ లో) వారిచే విధులను నిర్వహింపచేయుటకు, సదరు సమ్మె చేసిన కాలమునకు వేతనములు చెల్లించుటకు గాను అనుమతి కోరుచూ, గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది మరియు సదరు G.O.ను రికార్డు చేయగలందులకు అనుమతి కోరడమైనది.
(Rc. V2-102525/2026, E-116445)

6/670- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు సర్కిల్-2 ప్రాంతంలో 40 MLD అజిత్ సింగ్ నగర్ మురుగునీటి శుద్ధి కర్మాగారం (STP) కలదు దీనిని యూజ్డ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (UWTP) అని కూడా పిలవబడును. 2011వ సంII లో ఏర్పాటు చేసిన ఈ కర్మాగారము యొక్క నిర్వహణ బాధ్యతలు విజయవాడ నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్నవి.

భారత ప్రభుత్వం, గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే సంవత్సరం 2023 లో ప్రారంభించబడిన అమృత్ 2.0 లో భాగమైన జల్-హి-అమ్రిత్ కార్యక్రమంలో 40 MLD అజిత్ సింగ్ నగర్ STP ఆన్లైన్ పోర్టల్లో నమోదై పాలుపొందడం జరిగింది, అనంతరం జరిగిన మూడు దశల క్షేత్రస్థాయి మూల్యాంకనంలో 40 MLD అజిత్ సింగ్ నగర్ STP కు త్రి-స్టార్ రేటింగ్ లభించింది. స్టార్ రేటింగ్ ఆధారంగ STP నిర్వహణకు ప్రోత్సహకారంగా రూ.1.00 కోట్లు మంజూరు చేయటం జరిగింది. మొదటి దశలో రూ.70.00 లక్షలు విడుదల చేయటం జరిగింది.

దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం సర్కిల్ -II ప్రాంతంలోని 40 MLD అజిత్ సింగ్ నగర్ STP లో ఉన్న పాత మోటార్లు, పాత పంపు సెట్లు వాటి విద్యుత్ ప్యానెల్ బోర్డు పరికరాల స్థానంలో కొత్త మోటార్లు, కొత్త పంపు సెట్లు వాటి విద్యుత్ ప్యానెల్ బోర్డు పరికరాలు మరియు పురాతనమైయున్న బెల్ట్ కన్వేయర్, స్క్రూ క్లాసిఫైర్, స్థిర ఉపరితల ఎరేటర్ మరియు నాన్-క్లాగ్ సబ్మెర్సిబుల్ పంప్ సెట్ల ఏర్పాటుకు ప్రస్తుత SSR ఆధారంగా NAC, GST, QC ఛార్జీలు మరియు QC పై GST కలుపుకొని తయారుచేసిన అంచనాలు విలువ రూ.70.00 లక్షలు. ఈ మొత్తం ఖర్చును నగరపాలక సంస్థ జల్-హి-అమ్రిత్ మొదటి దశలో విడుదలైన రూ.70.00 లక్షలు ఇన్సెంటివ్స్ నుండి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్ సి.ఇ3-121182/2025)

7/671- ప్రభుత్వ ఉత్తర్వులు నెం.88, తేది: 11.12.2024, జి.ఓ. నెం.21, తేది: 17.02.2025 మరియు జి.ఓ. నం.48, తేది: 09.04.2025 ప్రకారం, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు "ఆంధ్ర ప్రదేశ్ స్థిరమైన ఎలక్ట్రిక్ మొబిలిటీ విధానం (Sustainable Electric Mobility Policy – SEMP 4.0) 2024-2029" ను జారీ చేసినది.

ఈ విధానం ప్రధాన ఉద్దేశ్యం పర్యావరణానికి హితమైన విద్యుత్ ఆధారిత రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం, ఎలక్ట్రిక్ వాహనాల (Electric Vehicles - EVs) వినియోగాన్ని పెంపొందించడం, ఎలక్ట్రిక్ మొబిలిటీ వాహనాలు, బ్యాటరీలు మరియు EV ఛార్జింగ్ పరికరాల తయారీ రంగాన్ని అభివృద్ధి చేయడం.

జి.ఓ.ఎం.ఎస్. నెం.88, తేది: 11.12.2024 ప్రకారం విడుదలైన విధానం ద్వారా EV తయారీదారులు మరియు వినియోగదారులకు పోటీ స్థాయి ప్రోత్సాహకాల ప్యాకేజీ ప్రకటించబడినది. ఈ విధానం ఆదేశాల జారీ తేదీ నుండి ఐదు (5) సంవత్సరాలపాటు లేదా కొత్త విధానం ప్రకటించే వరకు అమలులో ఉంటుంది.

జి.ఓ. నెం.21, తేది: 17.02.2025 ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసిన ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు కల్పిస్తూ రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసినది.

జి.ఓ. నెం.48, తేది: 09.04.2025 ద్వారా జారీ చేసిన సవరణల ప్రకారం, SEMP (4.0) 2024-29 విధానంలో కొన్ని చేర్పులు/సవరణలు చేయబడినవి. అదేవిధంగా, పరిశ్రమల డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి వారు, ఈ-మొబిలిటీ రంగంలో జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా, SEMP (4.0) 2024-29 అమలుకు సంబంధించి ఆపరేషనల్ మార్గదర్శకాలు జారీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించినారు.

ప్రభుత్వం పరిశ్రమల డైరెక్టర్ గారి ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ స్థిరమైన ఎలక్ట్రిక్ మొబిలిటీ విధానం (4.0) 2024-29 అమలు మార్గదర్శకాలను ఈ ఆదేశాలకు అనుబంధంగా ఆమోదించినది.

కావున, పై విషయమును గౌరవ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.
(Rc.E3-103632/2026)

8/672- శ్రీమతి మైలవరపు రత్నకుమారి, గౌరవ 44వ డివిజన్ కార్పొరేటర్ గారు 44వ డివిజన్ రామరాజ్య నగర్ మెయిన్ రోడ్డు నందు యద్దనపూడి క్రాస్ రోడ్డు, భారత్ గ్యాస్ లైన్ వద్ద గౌరవనీయులైన "కీ॥శే॥ పొట్టి శ్రీరాములు గారి విగ్రహంను" స్థానిక ప్రజల కోరిక మేరకు, వారి సొంత ఖర్చులతో ఏర్పాటు కొరకు అనుమతించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించియున్నారు. అందుపై క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటి వారు తీర్మానము నెం:33, తేది.1-9-2025 ద్వారా టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారికి రిమార్కుల నిమిత్తము రిఫర్ చేయుచూ తీర్మానించియున్నారు.

అందుపై ఈ కార్యాలయ టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము, కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎ.పి., వారు జారీ చేసిన సర్క్యులర్ Roc. No.21030/259/2025/G, తేది.8-6-2025 నందు పబ్లిక్ ప్రదేశములు/రోడ్లలో విగ్రహాలు/స్మారక చిహ్నాలు ఏర్పాటు విషయంలో రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారి G.O.Ms.No.55, తేది.8-4-2003 మరియు గౌరవ సుప్రీమ్ కోర్టు వారి ఉత్తర్వులు S.L.P. (C) No.8519/2006, తేది.18-1-2013 ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారు జారీ చేసిన G.O.Ms.No.18, తేది.18-2-2013 ల నందు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ పబ్లిక్ ప్రదేశములు/రోడ్లలో గల అనధికార విగ్రహములు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్ లు వెంటనే తొలగించుటకు తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించినందున మరియు ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, ఫుట్‌పాత్‌లు మరియు ఇతర ప్రజా వినియోగ

ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వబడదను విషయమును, తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్ సి.జి4-115945/2025 E.No.101967)

**<u>శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ M.L.A., గారి ప్రతిపాదన:</u>**

9/673- విజయవాడ నగరంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజు రోజుకూ పెరుగుతూ వస్తున్నది. పర్యావరణ హిత నగరాభివృద్ధి, వాయు ప్రమాణాల శుద్ధి, శక్తి సామర్థ్యం పెంపు వంటి లక్ష్యాల కోసం ఎలా పర్యావరణ స్నేహపూర్వక వాహన వ్యవస్థను ప్రోత్సహించాలో ప్రభుత్వాలు నిరంతరం దృష్టి సారిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం EV ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణకు ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు మరియు సబ్సిడీలను ప్రకటించారు.

ఈ నేపథ్యంలో, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పబ్లిక్ EV చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ పరిపాలనా ఆమోదం కొరకు ప్రతిపాదించుచున్నాను.

**ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక పథకాలు**

1) Fame India Phase-II Scheme (Faster Adoption and Manufacturing of Electric Vehicles):
- చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు కేంద్రం నుండి మద్దతు.
- మునిసిపల్ సన్నద్ధత ప్రాజెక్టులకు క్యాపిటల్ సబ్సిడీ లేదా ఇన్సెంటివ్ ఇవ్వబడుతుంది.
- చార్జర్ యూనిట్ల ఇన్స్టాల్మెంటు ఖర్చుపై సబ్సిడీ మెన్షన్.

2) State Electric Mobility Policy Incentives (Andhra Pradesh):
- రాష్ట్ర ప్రభుత్వం EV ఛార్జర్ స్థాపనలకు ప్రత్యేక ప్రయోజనాలు అమలు చేస్తోంది. (భూమి వినియోగ, స్టాంప్ ఛార్జీలు మినహాయింపు, లైసెన్స్ ఫీజులు తగ్గింపు వంటి అణువులు).
- Charging infra investment పై ప్రయోజనాలు, రాయితీలు.

3) Smart City Mission / Amrut / Urban Infra Funds:
- Smart City / AMRUT ఫండ్ల క్రింద Sustainable Mobility ప్రాజెక్టులకు ఆర్థికన్లు ఇవ్వటం.
- Charging Infra, EV ఫ్లీట్స్ రెడీ-మెడ్ లో ప్రాధాన్యత.

విజయవాడ నగరంలో ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలకు సౌకర్యవంతమైన చార్జింగ్ సదుపాయాలు అందించుట అవసరమై ఉంది. ఈ నేపథ్యంలో నగరంలోని ముఖ్య పబ్లిక్ ప్రదేశాలు, మునిసిపల్ పార్కింగ్ స్థలాలు మరియు రద్దీ ప్రాంతాలలో, ఎలక్ట్రిక్ వాహన తయారీదారులు వారి సొంత ఖర్చులతో EV ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చారు కావున, ప్రతిపాదించుచున్నాను.

ఈ ప్రాజెక్టు అమలుతో పర్యావరణ కాలుష్యం తగ్గించుటకు తోడ్పడుటతో పాటు, ప్రజలకు సౌకర్యవంతమైన EV ఛార్జింగ్ సదుపాయం లభించును. అదేవిధంగా లీజు / ఛార్జింగ్ ఫీజుల ద్వారా నగరానికి ఆదాయం లభించును. ఇది స్మార్ట్ సిటీ లక్ష్యాలకు అనుగుణమైన అవసరమైన మునిసిపల్ సేవగా భావించబడుచున్నది.

కాబట్టి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో EV ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

10/674- విజయవాడ నగరంలో మంచినీటి తీవ్ర సమస్యలు పరిష్కరించుటకు మంజూరైన రిజర్వాయర్లు నిర్మించాలని, రిజర్వాయర్లు అనుసంధానమైన వాటర్ పైపు లైన్లు త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు పైపు లైన్లు ద్వారా సరఫరా అగుచున్న వాటర్ కాలుష్యానికి గురి కాకుండా స్వచ్ఛమైన శుద్ధి చేయబడిన నీటిని సప్లయి చేయుటకు మరియు వేసవి నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

11/675- విజయవాడ నగరంలో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పధకం కొరకు గతంలో రూపొందించిన ప్రణాళిక లోని పెండింగ్ పనులు మరియు ప్రస్తుతం నగరంలో చిన్నపాటి వర్షానికి జలాశయం అవుచున్న వివిధ రోడ్ల వెంబడి ఉన్న పెద్ద, చిన్న సైడు డ్రైన్లు అన్నియు రైజింగ్ & వెడల్పు చేసి నిర్మించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని, ప్రస్తుత వేసవి కాలంలో ప్రధానమైన మేజరు, మైనరు అవుట్ ఫాల్ డ్రైన్ల యందు సిల్ట్, డెబ్రిస్ వెంటనే తొలగించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

12/676- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో AP టిడ్కో + PMAY పధకం ద్వారా నగరంలో నివాస గృహాలు లేని వారికి నివాస గృహాలు కేటాయించుటకు నిర్మించిన గృహ సముదాయాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల పనులు వెంటనే పూర్తి చేసి నివాస గృహాల లబ్ధిదారులకి కేటాయించాలని మరియు 2024 సాధారణ ఎన్నికల ప్రణాళికా హామీ ప్రకారం నగరంలో నివాస గృహాలు లేని నిరుపేద లబ్ధిదారులకి నివాస గృహాల నిర్మాణాల కొరకు కేటాయిస్తామన్న 2 సెంట్లు స్థలాలు నగరంలో అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బెల్లం దుర్గ, గౌ. డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదనలు:**

13/677- 15వ డివిజన్ ప్రాంతములో "రజిత్ భార్గవ" రోడ్డు చాలా ముఖ్యమైన రోడ్డు, విపరీతమైన ట్రాఫిక్ వలన రోడ్డు బాగా పాడైపోయినది.

దీనికి అనుబంధముగా వున్న ఆంజనేయస్వామి గుడి చివరి వరకు వున్న రోడ్డుకు తారు రోడ్డు వేయవలయును. మరియు పుట్ట రోడ్డు వరకు తారు రోడ్డు వేయవలయును.

సదరు ప్రాంతము పరిశీలించి "రజిత్ భార్గవ" రోడ్డుకు, అనుబంధ రోడ్లకు తారు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

14/678- 15వ డివిజన్ లో గల సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు నుండి పంప్ హౌస్ వరకు స్థానికులకు వాహనదారులకు చాలా ముఖ్యమైన మార్గం.

సదరు రోడ్డునకు ఒక వైపు సైడు డ్రైన్, కాంపౌండ్ వాల్ చాలా అవసరం.

కావున అధికారులు సదరు ప్రాంతమును పరిశీలించి అంచనాలు తయారు చేసి టెండర్స్ పిలిచి పనులు మొదలు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

15/679- 15వ డివిజన్ లో వున్న "సంకుల అన్నపూర్ణమ్మ" రోడ్డునకు సిమెంట్ రోడ్డు వేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలయును.

గత '4' సం.ల నుండి ఆ రోడ్డులో చిన్న చిన్న రిపేర్లు చేయకపోవటం వలన ఆ రోడ్డు అంతయూ పాడైపోయినది. వీలైనంత తొందరగా "సంకుల అన్నపూర్ణమ్మ" రోడ్డునకు సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

16/680- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఎంప్లాయీస్ మరియు పెన్షనర్స్ కొరకు 1996వ సంవత్సరములో అప్పటి అధికారులు అసోసియేషన్ హాల్ ను నిర్మించి ఉన్నారు. వాహనాలు తిరుగుటకు రోడ్డు వైడనింగ్ సమయములో అసోసియేషన్ హాల్ ను తొలగించినారు.

కమీషనరు గారికి గతంలో అసోసియేషన్ హాల్ ఉండేదనీ, అది తొలగించుట జరిగిందనీ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పాత క్యాంటీన్ ప్రక్కన గల ప్రదేశము నందు ఎంప్లాయిస్ కొరకు ఒక అసోసియేషన్ హాల్ నిర్మించాలని ఉద్యోగులు కోరియున్నారు.

అందుకు గత కమీషనరు గారు తేది.04-01-2023న అసోసియేషన్ హాల్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

సదరు ఉత్తర్వుల ప్రకారం అసోసియేషన్ హాల్ నిర్మాణం చేపట్టబడి ది.26-07-2023న గౌ. మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు, కమీషనరు శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, I.A.S., మరియు ప్రజా ప్రతినిధులతో అసోసియేషన్ హాల్ ప్రారంభోత్సవం జరిగినది. సదరు అసోసియేషన్ హాలు నందు పలు రకాల కార్యక్రమాలు, మీటింగ్స్, రిటైర్మెంట్ ఫంక్షన్స్, జాతీయ పండుగల కార్యక్రమాలు నిర్వహించుట జరుగుచున్నది.

ప్రస్తుతం సదరు భవనములో స్టేషనరీ ఐటమ్స్ లను ఉంచుట వలన అసోసియేషన్ హాలు వినియోగించలేకపోవుచున్నారు.

కావున, సదరు అసోసియేషన్ హాలును ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉపయోగపడే విధంగా చేయించి అప్పగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మహాదేవు అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

17/681- విజయవాడ నగర పాత బస్తీ ప్రాంతములో బ్రిటిష్ కాలంలో నిర్మించిన గాంధీ హిల్, నైజామ్ గేట్ అవుట్ ఫాల్ డ్రైన్లను ఆధునీకరించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

18/682- 4వ డివిజన్ పరిధిలోని వరలక్ష్మి నగర్ లో వరలక్ష్మి హరిజన సంఘంగా ది.23-04-1976 ఏర్పడి 50 సంవత్సరాలు అవుతుంది. పేద ప్రజలు నివసించు మురికివాడగా గుర్తించి అప్పటి O.D.A పధకము ద్వారా కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టి సంఘ సమావేశము, ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించే వారు, కాలక్రమేణ శిధిలావ్యవస్థకు చేరి భవనము వినియోగించుకోవటానికి వీలులేకుండా ఉండుటచే ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులు మరియు నగరపాలక సంస్థ నిధుల నుండి నిర్మాణం చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవనము పూర్తి చేసి ప్రారంభించుకోవటం జరిగింది.

ప్రస్తుతం కమ్యూనిటీ హాల్ నిర్వహణ నిమిత్తము 5 గురు సభ్యులతో నియమించిన కమిటి నందు స్థానిక హరిజన సంఘం సభ్యులు లేదా స్థానిక ప్రజలు ఎవరని కమిటి లోనికి తీసుకొనలేదు.

కావున నగరపాలక సంస్థ వారు పరిశీలించి కమ్యూనిటీ హాల్ భవనము యొక్క నిర్వహణ కమిటిలో స్థానికేతరులు కాకుండా హరిజన సంఘం లేదా స్థానికుల నుండి ఒక్కరిని నిర్వహణ కమిటి నందు సభ్యునిగా చేర్చి కమిటిని నియమించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

*(వరలక్ష్మి నగర్ హరిజన సంఘం వారు సమర్పించిన అర్జీని జతపరచడమైనది)*

**<u>శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

19/683- అయోధ్యానగర్ ప్రస్తుత 32వ డివిజన్ లో జన్మించి ఇప్పటికీ ఇక్కడే నివసిస్తూ నా శక్తి కొలదీ ప్రజా సేవ చేస్తున్నాను. నా భార్య అయిన చన్నగిరి వెంకటలక్ష్మి నాకు తోడుగా 30 సం.లుగా ప్రజా సేవ చేస్తూ 04-02-2022న పరమపదించినారు. ఆమె సేవలకు గుర్తుగా Dr.No.20-6-69/2C నుండి 20-6-69/2/2 వరకు (పసుపులేటి వారి వీధికి గల ఎడమ వైపు రోడ్డు) ఇది Dead End రోడ్డు కావున 6 ఇళ్ళు మాత్రమే కలవు. ఆమె సేవలను గుర్తిస్తూ ఈ వీధికి ఏ విధమైన పేరు లేనందున "చన్నగిరి వెంకట లక్ష్మి" వీధిగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

*(ఈ రోడ్డులో నివసించు వారి సంతకాలను మరియు ఫోన్ నంబర్లను ఇందుతో జత చేయడమైనది)*

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

20/684- 52వ డివిజన్ లోని మల్లిఖార్జునపేట లోని పెద్దమ్మ గుడి పైన వున్న సందుకు డోర్ నెం. 10-12-42 నుండి 10-12-142 గల 10-12-31/A సందునకు అక్కడ స్థానికంగా ఉంటూ ప్రజలకు ఆసరాగా వుండే ఒక్క వ్యక్తి మరియు 95 సం.రాల సీనియర్ సిటిజన్ అయిన "కోసూరు అప్పల నర్సమ్మ" పేరును సదరు వీధికి పెట్టుటకు అక్కడ ప్రజలు కోరియున్నారు కావున వీధి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

21/685- 45వ డివిజన్ లోని జోజినగర్ రోడ్డు కరెంటు ఆఫీసు నుండి 3వ లైన్ నకు తాహేరా బేగం వారి వీధిగా స్థానిక ప్రజలు ఎప్పటి నుండి ఆ పేరును పిలుచుకుంటున్నారు. కావున స్థానికుల కోరిక మేరకు ఆ వీధి నకు Dr.No.76-13-84/A నుండి Dr.No.76-13-87 వరకు ఉన్నటువంటి వీధి నకు "తాహేరా బేగం వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.
*(స్థానికుల సంతకాల పత్రమును జత పరచడమైనది.)*

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/686- 30వ డివిజన్ లో గల వినాయక్ నగర్ మెయిన్ రోడ్డు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ కలదు. దానివలన ఆ రోడ్డులో ఉన్నటువంటి వారి UGD కనెక్షన్స్ తీసుకొనుటకు అవకాశము లేనందున రేడర్ లైన్ ను రోడ్డుకు రెండు వైపులా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/687- 30వ డివిజన్ లో గల GVR నగర్ నందు ఉన్నటువంటి ట్రెండ్ సెట్ మెడోస్ వెనక వైపున ఉన్నటువంటి 0 లైన్ లో గల రెండు రోడ్లకు UGD లైను మరియు CC రోడ్డు వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

24/688- 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ 9వ లైన్ క్రాస్ రోడ్డు నుండి లచ్చన్ ఇన్ఫ్రా వెనకవైపు వున్న రోడ్డుకు ఇరువైపులా CC డ్రైన్ నిర్మాణము చేయవలసినదిగా కోరుచున్నాను.

25/689- 30వ డివిజన్ లో గల వినాయక నగర్ మరియు GVR నగర్ వైపు గల రైల్వే ట్రాక్ ప్రక్కన రైల్వే వారు గోడ నిర్మాణం చేసి వున్నారు. గతములో రైల్వే స్థలములోకి ఈ ప్రాంతం నీళ్ళు రైల్వే ట్రాక్ ద్వారా మురుగునీరు పారుదల అయ్యేవి. కానీ, వారు గోడ నిర్మాణం చేయటం వలన మురుగునీరు పారుదల లేనందున మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన మరియు దోమల పెరుగుదలతో ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున, మురుగునీరు పారుదల అయ్యే విధంగా కాలువల నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/690- 32వ డివిజన్ Lotus Land Mark ఎదురుగా ఉన్న అల్లూరి సీతారామరాజు పార్కు ఫిబ్రవరి-2024 లో శంకుస్థాపన చేయటం జరిగినది. రెండు సంవత్సరములు గడిచిననూ, ఇంతవరకు Shettle court, Walking track, Open gym సదుపాయములు కల్పించలేదు. అవి త్వరగా complete చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

27/691- పాత బస్ స్టాండ్ వద్ద గల "(స్క్రాప్ స్కల్ ఔెన్ (స్కల్ప్చేర్)" పార్కు నందు "కీ.శే.వంగవీటి మోహనరంగా, Ex. MLA" గారి విగ్రహం నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(నా సొంత నిధులతో నిర్మించగలను)

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/692- విజయవాడ నగరంలో షుమారు 12 లక్షల మంది పై బడి జనాభా వున్నారు. అనేక వ్యాపారాలు, షాపులు, రద్దీ కూడళ్ళు కలిగిన నగరం మనది. ప్రజలు మూత్ర విసర్జనకు మరియు అక్కడక్కడ ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ సరిగా లేకపోవడం వలన రోడ్ల పైన మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. కావున వున్న వాటిని అన్నింటినీ శుభ్రపరచి మరియు అవసరమైన ప్రాంతాలలో క్రొత్తవి ఏర్పాటు చేయవలసినదిగాను వీటన్నిటిపై ప్రతిరోజు కొంతమంది పర్యవేక్షించుచూ ఉండవలసినదిగా చాలా చోట్ల ఎక్కువగా డబ్బులు వసూలు

చేయుట జరుగుతుంది. వీటన్నింటినీ పరిశీలించి పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

29/693- ప్రస్తుత నగరపాలక సంస్థ కమీషనరు గారు తమ 1వ డివిజన్ పర్యటనలో భాగంగా శానిటరీ కార్యాలయం ఏర్పాటు చేయమని దాని కొరకు వెంకటేశ్వర నగర్ నందు గల ఇరిగేషన్ డిపార్టుమెంటు కు సంబంధించిన ఖాళీ స్థలంలో శానిటరీ కార్యాలయం ఏర్పాటు చేయమని అప్పటి AE, DE లకు స్థానిక ప్రజల సమక్షంలో మౌళిక ఆదేశాలు అందజేసారు.

1వ డివిజన్ లో శానిటరీ కార్యాలయం ఆవశ్యకత ఉన్నది కావున కార్యాలయం ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆ స్థలంలో శానిటరీ కార్యాలయం నిర్మించుటకు కౌన్సిల్ లో ప్రతిపాదన గతంలో పెట్టి ఉన్నాము.

ప్రస్తుతం ఆ ఇరిగేషన్ ఖాళీ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు అన్యాక్రాంతం చేయదలచి చుట్టూ సరిహద్దులు కట్టి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజా అవసరాల రీత్యా ఆ స్థలంలో శానిటరీ కార్యాలయం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

30/694- 57వ డివిజన్ లో చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ తూర్పు భాగములో సర్వే నెం.71/2, 71 స్థలములో క్రొత్తగా కాలనీ ఏర్పడింది. అక్కడ నివాసము వుండే ప్రజల ఇష్టం మేరకు ఆ ప్రాంతమునకు "అరుణాచల నగర్" గా నామకరణ చేయుటకు అక్కడ వుండే నివాసము ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయించుకున్నారు. కావున "అరుణాచల నగర్" గా నామకరణం చేయవలసిదిగా ప్రజల అభిప్రాయం మేరకు ప్రతిపాదించుచున్నాను.
*(స్థానికుల లేఖను సంతకాలు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ లతో జతపరచడమైనది.)*

31/695- చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ తూర్పు భాగమున వున్న ప్రాంతమునకు పైన తెలుపబడిన 4-4-1/5, 4-4-1/8 ఏరియాలో 200 కుటుంబాలకు మంచినీటి కుళాయిలు లేవు. వారికి మంచినీటి కుళాయిలు సదుపాయం ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాము. అదేవిధంగా మంచినీరు సదుపాయం అందించవలసినదిగా కోరుతున్నాము. అక్కడ క్రొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంకు ద్వారా వారికి మంచినీరు అందించవలసినదిగా కోరుతున్నాము.

ఈ విషయం నేను ప్రత్యక్షంగా చూసి వారితో మాట్లాడటం జరిగినది. ఇందులో చాలామంది మునిసిపల్ Assessment నెంబరు ఉన్నది. సకాలంలో వారు Tax లు కూడా చెల్లించి ఇస్తున్నారు.

కావున మంచినీటి కుళాయిలు వసతి కల్పించాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

32/696- న్యూ రాజరాజేశ్వరీ పేటలో చాలా కాలంగా కాలువలు నిర్మించటం జరిగినది. కాలువలు, కల్వర్టులు చాలా క్రిందికి పడిపోయి యున్నవి. పడిపోవడం వలన కాల్వలు సరిగా ప్రవహించకపోవటం వలన ఎక్కడి నీరు అక్కడి ఆగిపోయి నిల్వ ఉంటున్నాయి. మా డివిజన్ లో వుండే కల్వర్టులు మొత్తం పునర్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

33/697- 57వ డివిజన్ లో చివరి ప్రాంతము చనుమోలు వెంకట్రావు ఏరియాలో రోడ్లు నిర్మించవలసినదిగా కోరుతున్నాము. ఆ ప్రాంతములో నివాసము వుండే ప్రజలకు రోడ్డులు సక్రమంగా లేకపోవడం వల్ల వర్షం వస్తే నడవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బంది పడుచున్నారు. కావున ఆ ప్రాంతములో రోడ్లు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

34/698- 57వ డివిజన్ లో న్యూ రాజరాజేశ్వరీ పేట G+3 అపార్టుమెంట్స్ ఏరియా లో గతంలో పార్కు ఉండేది. ఆ స్థలములో పార్కు లేకుండా నిరుపయోగకరంగా వుంది. కావున, ఆ స్థలములో పార్కుని నిర్మించి ప్రజలకు ఉపయోగకరంగాను, చిన్న పిల్లలకు ఆడుకునేందుకు ఆట వస్తువులను అమర్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

35/699- 57వ డివిజన్ లో చివరిగా వుండే ప్రాంతం చనుమోలు వెంకట్రావు బ్రిడ్జి ఏరియా లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఆ ప్రాంతములో వుండే ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.

కావున, ఆ ప్రాంతములో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

36/700- పాత 14వ డివిజన్ ప్రస్తుత 15వ డివిజన్ నందు ఉన్నటువంటి వంగవీటి మోహనరంగా గారి ఉద్యానవనమును 2017వ సంవత్సరానికి VMC సాధారణ నిధులు మరియు అప్పటి కార్పొరేటర్ అయిన ఉమ్మడిశెట్టి బహదూర్ గారి నిధులతో అభివృద్ధి పరచినారు. దానిలో భాగంగా సీనియర్ సిటిజెన్స్ కూర్చోవటానికి షెడ్, కుర్చీలు, టేబుల్స్, త్రాగటానికి మంచినీటి వసతి సౌకర్యము, ప్రతిరోజూ వార్తా పత్రికల సౌకర్యము కల్పించినారు. పార్కులో ఉన్నటువంటి షెడ్డును 2024వ సంవత్సరములో పూర్తిగా నాలుగు వైపులా గోడలు కట్టి మూసి వేసినందున షెడ్డు వేడికి గాలి రాక సీనియర్ సిటిజెన్స్ ఎవరు షెడ్డు లోనికి వెళ్ళలేని పరిస్థితి ఉన్నందున సదరు షెడ్డుకు కిటికీలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

37/701- పాత 14వ డివిజన్ ప్రస్తుత 15వ డివిజన్ గా ఉన్నటువంటి స్మశాన వాటికను ఆధునికంగా అభివృద్ధి పరిచిన తరువాత ప్రతిరోజు పదుల సంఖ్యలో పార్థివ దేహాలు స్మశానవాటికలో దహన సంస్కారాలు జరుగుచున్నవి. పార్థివ దేహాలు తీసుకొచ్చేటటువంటి సందర్భములో పూలు, గులాములు, మరమరాలు మరియు బాణాసంచా కాల్చటం వలన పరిసరాలు ప్రతినిత్యం అశుభ్ర వాతావరణంతో పాటు డప్పులు (మేళతాళాలు) బాణాసంచా కాల్చటం మన రజిత్ భార్గవ I.A.S., గారి రోడ్డు లోని నివాసితులకు అసౌకర్యముగా ఉన్నందున సదరు రోడ్డు మొదటి నుంచి డప్పులు, బాణాసంచా, పూలు, గులాములు, మరమరాలు వేయకుండా నిషేధించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

38/702- విజయవాడ నగరములో మరణించిన వారి పార్థివ దేహాలను మట్టి చేయుటకు స్థలముల కొరత ఉన్న కారణముగా రామలింగేశ్వర నగర్ లోని క్రైస్తవుల స్మశాన వాటిక నందు మరణించిన వారి పార్థివ దేహాలను మట్టి చేయుట కొరకు మాత్రమే అనుమతించి ఎలాంటి సమాధులు కట్టరాదని VMC కౌన్సిల్ నందు తీర్మానాన్ని ఆమోదించారు. కానీ సదరు స్థలములో మరణించిన వారి పార్థివ దేహాల దగ్గర వారి పేర్లతో రాళ్ళు వేయుచున్నందున ఇతరుల దేహాలను మట్టి చేయుటకు అవకాశం లేకుండా ఉన్నందున సదరు రాళ్ళను కూడా వేయకుండా చూడవలసినదిగా ప్రతిపాదించటమైనది.

39/703- కృష్ణలంక APSRM హై స్కూల్ UGD పంపింగ్ స్టేషన్ నుంచి పోలీస్ కాలనీ UGD పంపింగ్ స్టేషన్ నుంచి ప్రతిరోజు మురుగునీరు పైప్ లైన్ ద్వారా రామలింగేశ్వర నగర్ ప్రధాన రహదారి నుంచి STP కి చేరుతుంది. రామలింగేశ్వర నగర్ ప్రధాన రహదారి ద్వారా ప్రతిరోజు వేలాది వాహనాలు ప్రయాణించటం వలన వారానికి ఒకసారి పైప్ లైన్ పగిలిపోవటం వలన మునిసిపల్ కార్పొరేషన్ కు నష్టం కలిగించటంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలుగుచున్నందున APSRM స్కూల్ దగ్గర నుంచి పోలీస్ కాలనీ పంపింగ్ స్టేషన్ అనుసంధానం చేసి కొత్తగా నిర్మించినటువంటి రిటైనింగ్ వాల్ కు ప్రక్కగా రామలింగేశ్వర నగర్ లోని STP కి మురుగునీటి పారుదలకు పైప్ లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

40/704- రాణీగారి తోట బాపనయ్య నగర్ మెయిన్ రోడ్డు కొత్త BT రోడ్డుతో పాటు ఇరువైపులా సైడు కాలువలు కొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

41/705- రాణీగారి తోటలో సిద్ధం కృష్ణా రెడ్డి రోడ్డు క్రొత్త BT రోడ్డు ఏర్పాటు చేయాలి. ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

42/706- రాణీగారి తోట అండర్ పాస్ కి గతంలో తీర్మానం చేసినారు. అనేక సార్లు తీర్మానించిన ప్రతిపాదనపై National High Way వారితో మాట్లాడటం జరిగినది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత MLA గారు Sub-Way గురించి 45 రోజుల క్రితం టెండరు అయినది, పనులు పూర్తి చేస్తామని చెప్పి యున్నారు. కావున ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రతిపాదించుచున్నాను.

43/707- రాణీగారి తోటలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసిన ఘనత డాక్టర్ Y.S.రాజశేఖర రెడ్డి గారు మాజీ ముఖ్యమంత్రి వర్యులు రాణీగారితోట సిద్ధం కృష్ణారెడ్డి రోడ్డు మరియు రాధాకృష్ణ మూర్తి రోడ్డు కలిసే జంక్షన్ "డాక్టర్ Y.S.రాజశేఖర్ రెడ్డి జంక్షన్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తూ ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

44/708- 17వ డివిజన్ లో దేవరల్లు ఆంజనేయులు రోడ్డులో కల్వర్టులు పూడి పోయి యున్నవి. కొత్త కల్వర్టులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

45/709- రాణీగారితోట దగ్గర National High way పై అధికారులు శాంక్షన్ చేసిన Sub-way కు టెండర్ల ప్రక్రియ జరిగినది అన్నారు. నేను కార్పొరేటర్ గా గెలిచిన తరువాత రాణీగారితోట ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అనేకసార్లు అండర్ పాస్ గురించి కౌన్సిల్ లో తీర్మానం చేసి యున్నారు. అసలు Sub-Way ని ఎప్పుడు ప్రారంభిస్తారు. Sub-Way ను వీలైనంత త్వరగా టెండర్లు పిలిచి పని పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

46/710- 17వ డివిజన్ పరిమళ హాస్పటల్ ప్రక్కన ఉన్నటువంటి ఖాళీ స్థలంలో జిమ్ బిల్డింగ్ ఏర్పాటు చేసి ఉన్నాము. జిమ్ పరికరాలను ఏర్పాటు చేసి ఇప్పటికీ ప్రారంభించలేదు. కావున, సత్వరమే ప్రారంభించి శిలా ఫలకాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

47/711- 37వ డివిజన్ లోని రాజీవ్ గాంధీ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ వెనక ఉన్నటువంటి రైల్వే ట్రాక్ ఆనుకుని ఉన్న పాకలు 2016 సంవత్సరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గృహాలు మొత్తం కాలిపోవడం జరిగింది. అప్పుడు ఆ పేద ప్రజలకు నగరపాలక సంస్థ వారు వారికి జక్కంపూడి లోని గృహాలను కేటాయించడం జరిగినది. కానీ, ఇంతవరకు వారికి రిజిస్ట్రేషన్ చేయలేదు. కావున ఆ పేద ప్రజల వద్ద నుండి ఫీజు చెల్లించిన తదుపరి రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరుచున్నాను. అలాగే జక్కంపూడి మరియు వాంబే కాలనీ, కబేళా సెంటర్, న్యూ రాజరాజేశ్వరీపేట యందు గల ఖాళీగా ఉన్న 2500 గృహాలను వెంటనే పేద ప్రజలకు కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

48/712- డివిజన్ పరిధిలోని శ్రీలంక కొండ పైన మసీదు వీధి కొండ పైన రోడ్డుకు అనుసంధానం చేస్తూ రోడ్డు మార్గం వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

49/713- డివిజన్ పరిధిలోని శ్రీలంక కొండ మెట్ల మార్గమునకు రైలింగ్ సౌకర్యం కల్గించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

50/714- డివిజన్ పరిధిలోని కుమ్మరి బజార్ ప్రాంతంలో తరచూ UGD సమస్యలు వస్తున్నవి కనుక UGD వ్యవస్థను పునరుద్ధరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

51/715- డివిజన్ పరిధిలోని కుమ్మరి బజార్ ప్రాంతం లోకి 3వ డివిజన్ గంగిరెద్దుల దిబ్బ ప్రాంతం నుండి చిన్న బోర్డింగ్ స్కూల్ మీదుగా వస్తున్న Drain Water ని దారి మళ్ళించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/716- డివిజన్ పరిధిలోని BH నగర్ Dr.అంబేద్కర్ విగ్రహం రోడ్డు తరచూ Drain water తో మునిగిపోతున్నది. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

53/717- 52వ డివిజన్ లోని కొండ ప్రాంతం మొత్తం సందులలో వుండే కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటిలో ఎలుకలు, పందికొక్కులు మధ్య మధ్య లో పాడు చేసి నీటిని మెట్లపై వెళ్ళే విధంగా చేస్తున్నాయి. దానివలన మెట్లు కూడా పూర్తిగా దెబ్బ తింటున్నాయి. కావున ప్రతి 2 సం.లకు ఒక్కసారి కాలువలను మరియు మెట్లను పరిశీలించి అవసరమైన చోట వెంటనే మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

54/718- 8వ డివిజన్ లో Pending లో ఉన్న Works వెంటనే Start చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

55/719- రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని మా డివిజన్ లో నీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

56/720- 8వ డివిజన్ లో Street Dogs Problem ఎక్కువగా ఉన్నది. లిటిల్ బ్రైన్స్ స్కూల్ రోడ్డులో కుక్కలు ఒక బాలుడిపై దాడి చేయటం వలన హాస్పటల్ లో జాయిన్ అయి డిశ్చార్జి అయినాడు. అదేవిధముగా BSRK స్కూల్, కాలేజీ రోడ్డుల పైన దాదాపు 9, 10 కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. డెలివరీ అయిన కుక్కలు పిల్లలతో వెంట పడుతున్నాయి. కావున చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

57/721- ప్రతి డివిజన్ లో స్వర్ణ వార్డుల యందు (సచివాలయం) మరియు ప్రతి రోడ్డు కార్నర్ లో డ్రైనేజీ, వాటర్ EE, Dy.EE, AE ల ఫోన్ నెంబర్లతో కూడిన పేర్లను Display చేయునట్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్, ఏరియా శానిటరీ మేస్త్రీల పేర్లు, ఫోన్ నెంబర్లు, స్ట్రీట్ లైటింగ్ EE, Dy.EE, AE ల మరియు పార్కు సెక్షన్ కు సంబంధించి Dy.EE, AE ఫోన్ నెంబర్లను పార్కుల వద్ద Display చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ విధంగా Display చేసిన యెడల కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలు వెంటనే పరిష్కరించబడును.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

58/722- విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధిలో భూ గర్భ డ్రైనేజీ పథకమును (UGD) త్వరితగతిన పూర్తి చేసి ప్రజా వినియోగం లోనికి వచ్చు విధంగా తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

59/723- విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధిలో 60% పేద, మధ్య తరగతి ప్రజలు నివసిస్తున్నారు. కానీ, ప్రభుత్వ ఆధ్వర్యంలో జూనియర్ మరియు డిగ్రీ కళాశాల నేటి వరకు లేదు. ప్రైవేట్ కార్పోరేట్ కాలేజీలలో విద్యాభ్యాసం కొరకు కాలేజీ ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో పేద, మధ్య తరగతికి చెందిన కుటుంబాల విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగించడం లేదు.

కావున, పశ్చిమ నియోజక వర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జూనియర్ మరియు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

60/724- విజయవాడ నగరంలో ఆస్థి పన్ను చెల్లిస్తున్న నివాస గృహాలు మరియు వాణిజ్య, కమర్షియల్ ఆస్థిపన్ను అసెస్మెంట్ లు పన్ను చెల్లింపుల విధానములో నిర్ణయిస్తున్న అపరాధ రుసుము (వడ్డీ) లను రద్దుపరిచి నగర ప్రజలకు పన్ను భారాలలో ఉపశమనం కలిగించాలని ప్రతిపాదించడమైనది.

61/725- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో ప్రభుత్వంచే శాంక్షన్ చేయబడిన పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న వారిలో ఖాళీ పోస్టులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

62/726- విజయవాడ నగరంలో ఆహార పదార్థాలు, పానీయాలలో కల్తీ రసాయనాలు నియంత్రించుటకు, కల్తీ నిరోధక చర్యలు పర్యవేక్షించుటకు అవసరమైన Food Inspector పోస్టులు నగరపాలక సంస్థకు మంజూరు చేయబడి, Food Inspector లను వెంటనే భర్తీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

63/727- విజయవాడ నగరపాలక సంస్థ పర్మినెంట్ ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లించవలసియున్న వేతనాల Pending బకాయిలు దీర్ఘకాలంగా చెల్లించకపోవటం వలన వారు ఆర్థికంగా తీవ్ర నష్టం ఎదుర్కొనవలసి వస్తున్నది. ఉద్యోగులకు న్యాయంగా చెల్లించవలసిన వేతనాల Pending బకాయిలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

64/728- 33వ డివిజన్ లో ఇంతకు ముందు కౌన్సిల్ లో ఆమోదించిన రోడ్లు మరియు పేవర్ బ్లాక్స్ వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

65/729- 33వ డివిజన్ లో నూతనంగా నిర్మిస్తున్న కర్మల భవనమునకు ప్రజల అవసరార్థం పైన కూడా 2 అంతస్తులు అనగా 1st Floor భోజనశాల మరియు 2nd Floor నందు గదులు నిర్మించవలసినదిగా మరియు 1st Floor నిర్మాణమునకు మరియు 2nd Floor నందు గదుల నిర్మాణమునకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

66/730- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ వాటర్ రిజర్వాయర్ ఉన్న వీధికి స్వాతంత్ర్య సమరయోధుడు "సర్దార్ భగత్ సింగ్ వీధి" గా నామకరణం చేయాలని ప్రతిపాదించడమైనది.

67/731- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ వివిధ వీధులకు కృష్ణా జిల్లా గెజిట్ నోటిఫికేషన్ Rc.No.A1-64638/06, Rc.No.183/2007, dt.29-09-2007 ప్రకటన తుది నోటిఫికేషన్ నందు డోర్ నెంబర్ల వారీగా ఉన్న వివిధ వీధులకు ఉన్న పేర్లు మరియు డోర్ నెంబర్లతో కూడిన వీధి పేర్ల బోర్డులు ప్రతి వీధి ప్రారంభం మరియు చివర ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు,
ఫ్లోర్ లీడర్ గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda –U/s. 88(J) for the Council Meeting Dt.11-03-2026.**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, గౌ. డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు :**

68/732- 58వ డివిజన్ లోని వినాయక నగర్ కాలనీ నందు రోడ్లు మరియు UGD సౌకర్యం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

69/733- 58వ డివిజన్ లోని ఇందిరా నాయక్ నగర్ చివరన ఉన్న రోడ్లకు కనీసం తాత్కాలికంగా wet mix తో రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/734- 58వ డివిజన్ బాగా విస్తరించి యున్నందున శానిటరీ సిబ్బంది కొరత తీవ్రంగా ఉండి, పారిశుధ్య నిర్వహణకు ఇబ్బందికరంగా ఉన్నది. కావున, పారిశుధ్య సిబ్బందిని పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

71/735- 58వ డివిజన్ లోని వడ్డెర కాలనీ, మదీనా మసీద్ ఏరియా, P&T కాలనీ, షాదీ ఖానా ఏరియా, శివాలయం ఏరియాలలో డ్రైన్స్ మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

72/736- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు ఎక్కువగా పేదవారు జీవించడం జరుగుతుంది. కావున ప్రతి ఇంటికీ UGD కనెక్షన్ ఉచితంగా ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

73/737- వాంబే కాలనీ 60వ డివిజన్ నందలి Excel Plant లో నూతనంగా నిర్మించిన JnNURM గృహాలను నిరుపయోగముగా ఉండటం వలన గంజాయి బ్యాచ్, ఆకతాయిలకు అడ్డా గా మారింది. కావున ఈ గృహాలను ఇల్లు లేని పేద వారికి కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

74/738- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు జంధ్యాల దక్షిణామూర్తి ఎలిమెంటరీ స్కూల్ మరియు హై స్కూల్ నందు పెయింటింగ్స్ మరియు పిల్లలు ఆడుకొనుటకు ఆట వస్తువులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75/739- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు శాంక్షన్ అయినటువంటి పెండింగ్ వర్క్స్ మొదలుపెట్టవలసినదిగా కాంట్రాక్టర్లను అడిగితే మాకు బిల్లులు రావటం లేదని చెబుతున్నారు. కావున, పెండింగ్ లో ఉన్న వర్క్స్ ని మొదలు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :**

76/740- విజయవాడ నగరపాలక సంస్థ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం V.నారయణమ్మ ఇంటి వీధి 6-13/5-57 నుండి 6-13/5-58B వరకు S.రాములమ్మ ఇంటి వీధి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

77/741- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు మెయిన్ రోడ్డు (జోడు బొమ్మలు) నందు డోర్ నెం.6-14/1-1 నుండి 6-14/1-4 వరకు ఉన్న వాటర్ బూస్టరు పంపు వీధికి మాజీ కార్పొరేటర్ కీ. శే. స్వర్గీయ "పణుకు శేషగిరిరావు గారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

78/742- విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధి ప్రాజెక్టు పనుల నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని CFMS ఖాతాకు బదిలీ జరగకుండా నేరుగా నగరపాలక సంస్థ కమీషనరు గారి ఎకౌంటు కు జమ అవునట్లు తగు చర్యలు రాష్ట్ర మునిసిపల్ మంత్రి శ్రీ P.నారాయణ గారు ప్రకటించి ఉన్నారు. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. గౌరవ రాష్ట్ర మంత్రి గారు ప్రకటించిన విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరైన నిధులు నగరపాలక సంస్థ కమీషనరు గారి అకౌంట్స్ నకు జమ అవునట్లు తగు ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ప్రతిపాదించడమైనది.

79/743- విజయవాడ నగరపాలక సంస్థ కృష్ణలంక స్వర్గపురి విద్యుత్ స్మశాన వాటిక నందు అనాధ శవాలను దహనం చేయుటకు మరియు నగరంలో వివిధ డివిజన్ల నుండి విద్యుత్ స్మశాన వాటికకి వచ్చు శవాలను దహనం చేయుటకు 3 (ముగ్గురు) కార్మికులు గత 5 సంవత్సరాల నుండి పని చేయుచున్నారు.

1) కుంభా సోమయ్య, S/o.పరమేశ్వర రావు – ఆధార్ నెం.9116 5203 2656
2) గంజి కనకారావు, S/o.మాధవరావు – ఆధార్ నెం.7201 1846 8092
3) ఉప్పతల రవి, S/o.రాములు – ఆధార్ నెం.4308 5342 3576

పై తెల్పిన (3) ముగ్గురు కార్మికులకు 2021 కరోనా వ్యాధి తగ్గుదల ముగింపు జరిగిన సమయం వరకు మాత్రమే వేతనాలు చెల్లించడం జరిగింది. కానీ, ఆ తరువాత కాలం నుండి వేతనాలు చెల్లించకపోవడం వలన ఆయా కార్మికుల కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కానీ, వారు ప్రస్తుతం కూడా పని చేస్తూ జీవిస్తున్నారు.

కావున పై తెల్పిన (3) ముగ్గురు కార్మికులను స్వర్గపురి విద్యుత్ స్మశాన వాటిక నందు అనాధ మరియు నగరం లో నుండి వచ్చు శవాలను దహనం చేయు నిమిత్తం స్మశాన వాటిక (APCOS లేదా ఇతర) కార్మికులుగా నియమించి వారికి కనీస వేతనాలు చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

80/744- 34వ డివిజన్ పరిధి లోని ప్రభాస్ కాలేజి పరిధిలో హాకర్లు కొంతమంది వ్యాపారాలు చేస్తున్నారు. చాలా చిన్నపాటి జీవితాలు. ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా ఈ రోజు నోటీసులు కూడా జారీ చేయకుండా వారి బళ్ళు (7) మరియు లక్ష రూపాయలు విలువైన చేరుకు రసం బండి దారుణంగా అధికారులు (VMC) చిన్నాభిన్నం చేయడం జరిగింది. వారికి పరిహారంగా వారికి కొత్త బండ్లు మరియు కొత్త చెరుకు మిషను బండి ఇవ్వడమే కాకుండా ఇంకొకసారి ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా హాకర్లకు ఎట్లాంటి ఇబ్బంది కలుగకుండా పర్మినెంట్ సొల్యూషన్ చూపించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

81/745- 64వ డివిజన్ లోని నూజివీడు రోడ్డు జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు నుండి కుందా వారి కండ్రిక మెయిన్ రోడ్డు విజయవాడ నగరంలోకి వచ్చు వాహనాలు వెళ్ళుచున్నవి. ఆటోనగర్ నకు కండ్రిక రోడ్డు దగ్గరగా ఉండటం వలన వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంది చాలా యాక్సిడెంట్లు అవుతున్నవి. కావున దీనిపై ప్రత్యేక దృష్టి ఉంచి ఈ రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం "80 అడుగుల రోడ్డు" గా వెడల్పు చేసి సెంటర్ డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

82/746- 41వ డివిజన్ పరిధిలో గల K.V.B.Bank ప్రక్క రోడ్డు క్రాంబే రోడ్డు నుండి తూర్పు పాకల మధ్యలో 76-8-8 to 76-6-35/1 గల రోడ్డుకు VMC కార్పొరేటర్ గా సేవలందించిన "మొహమ్మద్ ఇర్ఫాన్" గారి పేరును వీధి పేరుగా నామకరణం చేయవలసినదిగా స్థానికులు కోరుచున్నారు. కావున ప్రతిపాదిస్తున్నాను.

83/747- 41వ డివిజన్ పరిధిలో గల K.V.B.Bank ప్రక్క రోడ్డు క్రాంబే రోడ్డు నుండి తూర్పు పాకలు మధ్య ఉన్న CC రోడ్డు పల్లంగా ఉన్నందున వర్షాకాలంలో నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున CC రోడ్డు ఎత్తు పెంచి నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

84/748- భవానీపురం క్రాంబే రోడ్డు వెంబడి వున్న ప్రధాన కాలువల మీద ఉన్న Manhole మూతలు విరిగిపోయినవి. పాదచారులకు ప్రమాదకరంగా ఉన్నవి. కావున కొత్త మూతలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తునాను.

85/749- 41వ డివిజన్ పరిధిలో గల వీధులకు “NAME BOARDS” ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

86/750- విజయవాడ లోని గాంధీనగర్ “ఏలూరు కాలువ” లెనిన్ సెంటర్ లోని “రైవస్” కాలువలో బాగా “చెత్త” పేరుకుపోయి “Water Pollution” మరియు దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కావున, చాలా ప్రాముఖ్యత కలిగిన ఈ రెండు కాలువలలో చెత్తను మరియు గుర్రపు డెక్కలను తొలగించి పర్యావరణాన్ని కాపాడాలి. దోమల బారి నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నాను. సంవత్సరానికి రెండు సార్లు ఈ కార్యక్రమాన్ని VMC మరియు ఇరిగేషన్ డిపార్టుమెంటు కలసి చూసి నీటిని శుభ్రంగా ఉంచాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

87/751- 23వ డివిజన్ చెరుకుపల్లి వారి వీధికి కొన్ని రోజుల క్రితం మల్లాది వారి వీధి నుండి ఏలూరు రోడ్డు వరకు కొత్త వాటర్ పైపు లైన్ వేయటం జరిగింది. దీనివలన రోడ్డు బాగా గుంటలు పడి స్థానిక ప్రజలకు వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి చెరుకుపల్లి వారి వీధికి మల్లాది వారి వీధి నుండి ఏలూరు రోడ్డు వరకు కొత్త CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

88/752- 23వ డివిజన్ గవర్నర్ పేట, సూర్యారావు పేట రెండు ఏరియాలు కలిపి ఉండే ప్రాంతం. ఇది చాలా పెద్ద డివిజన్ ఈ డివిజన్ నందు ఎక్కువగా షాపింగ్ కాంప్లెక్స్ లు, గవర్నమెంట్ బంగ్లాలు, స్టూడెంట్స్ హాస్టల్స్ ఉన్నాయి. ఈ డివిజన్ కమర్షియల్ ఏరియా ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతం. ఈ ప్రాంతానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లియర్ చేయటానికి ఒక్క వాహనం మాత్రమే ఉంది. ఒక్క వాహనం వలన సమస్యలు సరిగా పరిష్కారం చూపలేక ఇబ్బంది పడుతుంటే ఇదే వాహనాన్ని గవర్నమెంట్ బంగ్లా కి, బందర్ రోడ్డు లో దుమ్ము లేవకుండా ఉండటానికి వాటరింగ్ చేయటానికి ఉపయోగిస్తున్నారు. దీనివలన డివిజన్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలకి త్వరగా పరిష్కారం చూపలేకపోతున్నారు. కాబట్టి గవర్నర్ గారి బంగ్లా కి, బందరు రోడ్డు వాటరింగ్ కి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరొక వాహనాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

89/753- విజయవాడ నగరంలో మురుగునీటి పారుదల లో ఎక్కడ అయితే ఇబ్బందులు తలెత్తి పారుదలకి ఆటంకాలు ఏర్పడుతున్నాయో సైడ్ డ్రైన్స్ ఎక్కడ అయితే పారుదల లేక నీరు నిలువ ఉంటుందో అక్కడ “శానిటరీ” సిబ్బంది గ్యాంగ్ వర్క్స్ పెట్టి మురికినీటిని తొలగించి ప్రజలను దోమల బారి నుండి కాపాడి దుర్వాసన రాకుండా పూర్తి స్థాయిలో “బ్లీచింగ్” చల్లి ప్రజలను కాపాడాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

90/754- విజయవాడ నగరంలో వీధి వ్యాపారులుగా (స్ట్రీట్ వెండర్సు) జీవనోపాధి పొందుచున్న హాకర్లను సమగ్ర సర్వే నిర్వహించి అర్హులుగా గుర్తించబడిన హాకర్లకు వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేసి, నగరంలో వారి వ్యాపారాభివృద్ధికి తగిన ఆర్థిక ప్రత్సాహక ఋణాలు మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

91/755- 16వ డివిజన్ పోలీస్ కాలనీ లోని ఉమ్మడి స్థలము నందు విజయవాడ నగరపాలక సంస్థ 2009 ఉద్యానవనముగా అభివృద్ధి పరచుటకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించినారు. సదరు స్థలము నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2023వ సంవత్సరములో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయుట కొరకు కావలసినటువంటి సిబ్బందితో పాటు భవన నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేసినారు. భవన నిర్మాణము స్లాబు వరకు వచ్చిన తరువాత ఎలాంటి ఆధారాలు లేకుండా ఇరిగేషన్ శాఖ నాలుగో తరగతి ఉద్యోగస్తులు తమకు చెందినదని గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్టు వారి నుంచి స్టే ఆర్డర్ తీసుకొని వచ్చి భవన నిర్మాణాన్ని నిలుపుదల చేసినందు వలన అర్బన్ హెల్త్ సెంటర్ ను 18వ డివిజన్ కి మార్చినందు వలన డివిజన్ లోని ప్రజలు అనారోగ్యం వచ్చినపుడు సదరు ప్రాంతానికి వెళ్ళలేక RMP డాక్టర్ల వద్దకు వెళ్లి సొమ్ము ఖర్చుతో పాటు మరింత అనారోగ్యానికి గురి అవుతున్నందున వెంటనే సదరు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, గౌ. మేయరు గారి ప్రతిపాదనలు :</u>**

92/756- శ్రీ తాడిశెట్టి నాగేశ్వర రావు ఆంధ్ర ప్రదేశ్ సగర (ఉప్పర) సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, విజయవాడ నగరములో వన్ టౌన్, మల్లిఖార్జునపేట, ఉప్పరవాగు ప్రాంతము నందు షుమారు నాలుగు వేల మంది నివాసితులు ఉంటున్నారనియూ, వీరిలో చాలా మంది నగరపాలక సంస్థ నందు మరియు డ్వాక్రా గ్రూపుల నందు పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేయుచున్నారని తెలియజేసియున్నారు. వీరందరూ బి.సి కులమునకు చెందిన నిరుపేద కుటుంబీకులు మరియు కూలీ పనులు చేసుకుంటున్నారు. వీరికి సాంస్కృతిక కార్యక్రమాలు, శుభ - అశుభ కార్యక్రమములు మరియు ఇతర సమావేశాలు నిర్వహించడానికి సరైన వేదిక లేదనియూ మరియు వీరికి బయట ఎటువంటి సత్రములు ఇవ్వబడక అద్దెలు కట్టుకొనే స్తోమత లేక రోడ్ల పైనే షామ్యానాలు వేసి భోజన కార్యక్రమములు జరుపుకొనుచున్నారని వారి యొక్క లేఖలో తెలియజేసియున్నారు.

వీరియొక్క అర్జీని పరిశీలించగా గతములో కౌన్సిల్ తీర్మానము నెం.192/641, తేది.17-09-2010న సదరు సగర (ఉప్పర) కులస్తులకు ఉప్పర వాగు కొండ ప్రాంతములో కొత్త మెట్ల పై భాగమున నిరుపయోగముగా ఉన్న మరుగుదొడ్ల స్థలము షుమారు 150 చ॥గ॥ల సగర (ఉప్పర) కులస్తులకు వారి సొంత ఖర్చులతో కమ్యూనిటీ హాలు, కళ్యాణమండపము నిర్మించుకొనుటకు కేటాయిస్తూ తీర్మానము చేసియున్నారు. కానీ, ఆ యొక్క స్థలములో మరుగు దొడ్లు నిర్మాణం చేసియున్నారు.

ప్రస్తుతము కొత్త మెట్ల ప్రక్కన గతములో వారికి కేటాయించిన స్థలమునకు ఉత్తర భాగమున క్రింద గల స్థలము నిరుపయోగముగా ఖాళీగా ఉన్నందున ఆ యొక్క స్థలమును వారికి కేటాయించినచో వారే వారి సొంత ఖర్చులతో కమ్యూనిటీ హాలు, కళ్యాణమండపము నిర్మాణము చేసుకొనగలమని తెలియజేసియున్నారు.

కావున, స్థానిక సగర (ఉప్పర) సంఘం వారి కోరిక మేరకు ఉప్పర వాగు కొండ ప్రాంతములో కొత్త మెట్ల వద్ద ఉత్తర భాగములో ఉన్న ఖాళీ స్థలమును సగర (ఉప్పర) కులస్తులకు కేటాయించి వారి యొక్క సొంత నిధులతో కమ్యూనిటీ హాలు, కళ్యాణమండపము నిర్మించుకొను నిమిత్తము అనుమతిని ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ యొక్క లేఖతో పాటుగా స్థానిక ప్రజల సంతకములతో కూడిన లేఖను జత చేయుచున్నాను.

93/757- 4వ డివిజన్ లోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో గల స్థానిక ప్రజలు తమ యొక్క లేఖలో సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ రెండో క్రాస్ రోడ్డు లయోలా గార్డెన్స్ నుండి వెటర్నరీ కాలనీ వరకు గల రోడ్డుకు కాలనీలో అందరితో ఎంతో గౌరవముగా, పెద్దరికముతో కలిసిమెలిసి ఉంటూ సమాజహితము కోరేటటువంటి వ్యక్తి అయిన శ్రీ బాయన వెంకటరావు గారి పేరును రోడ్డుకు నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

కావున, స్థానిక ప్రజల యొక్క కోరిక మేరకు సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ రెండో క్రాస్ రోడ్డు లయోలా గార్డెన్స్ నుండి వెటర్నరీ కాలనీ వరకు గల రోడ్డుకు "శ్రీ బాయన వెంకటరావు గారి రోడ్డు" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ యొక్క లేఖతో పాటుగా స్థానికుల యొక్క సంతకములతో కూడిన లేఖను జత చేయుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

94/758- విజయవాడ నగరం కృష్ణలంక 22వ డివిజన్ నుండి రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్ వరకు ఉన్న ప్రజలకి కృష్ణానది హెడ్ వాటర్ వర్క్స్ నుండి శుద్ధి చేయబడిన మంచినీటిని సరఫరా చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

95/759- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము నందు నూతనంగా నిర్మాణం చేపట్టిన న్యూ బిల్డింగ్ నందలి గ్రౌండ్, మొదటి, మూడవ అంతస్తుల యందు కూడా నిర్మాణాలు పూర్తి చేసి న్యూ బిల్డింగ్ మొత్తం వినియోగం లోనికి వచ్చు విధంగా తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

96/760- విజయవాడ నగరపాలక సంస్థ అన్ని డివిజన్ల ప్రజలకు సరఫరా చేయబడుచున్న మంచినీటి లోని కాలుష్యం నిష్పత్తిని పరిశీలించు IBM ల్యాబ్ ను హెడ్ వాటర్ వర్క్స్ వద్ద గానీ, నగరంలో అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేయుటకు మరియు సంబంధిత కెమిస్టు అధికారి పోస్టును విజయవాడ నగరానికి శాంక్షన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

97/761- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాల నుండి రావాల్సిన రెవిన్యూ బకాయిలు పెద్ద మొత్తములో పెండింగ్ లో ఉండి నగరపాలక సంస్థకు జమ జరగకపోవడం వలన నగారాభివృద్ధికి ఆటంకం ఏర్పడుచున్నది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విజయవాడ నగరపాలక సంస్థకు రావాల్సిన రెవిన్యూ బకాయిలు మొత్తం వసూలు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

98/762- గుణదల 1వ డివిజన్ లో టీచర్స్ & ఎంప్లాయిస్ కాలనీ యందు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయుట కొరకు VMC వారు దరఖాస్తులను APCPDCL వారికి ఇవ్వడమైనది. కావున, విద్యుత్ సౌకర్యం కల్పించుటకు 33/11 KV Sub-Station ను మా కాలనీ యందు నిర్మించుటకు తగు స్థలమును కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(దీనిపై Superintending Engineer గారు కమీషనరు గారికి వ్రాసిన లేఖను జతపరచడమైనది.)*

**<u>శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

99/763- 9వ డివిజన్ లో కోతుల బెడద ఎక్కువగా ఉన్నది. వాటిని నివారించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

100/764- 9వ డివిజన్ లో కుక్కలు ఎక్కువ అయి పిల్లల వెంట మరియు వాహనదారుల వెంట పడుతున్నాయి. వాటిని నివారించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

101/765- 9వ డివిజన్ లోని వీధులకు వీధి పేర్లు ఉన్న బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

102/766- 9వ డివిజన్ లోని మసీదు రోడ్డు నుంచి సేవా నికేతన్ రోడ్డు మధ్య ఉన్న కాల్వ కట్ట రోడ్డు కాల్వ పక్కన రోడ్డు గోడ ODA సమయంలో నిర్మించినది. అది ఇప్పుడు కోతకు గురయ్యి ధ్వంసమైనది. ఇప్పుడు దానిని కాంక్రీట్ వాల్ నిర్మించి రోడ్డు కాపాడవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

103/767 9వ డివిజన్ లో CC మరియు BT రోడ్డు చాలా సంవత్సరాల క్రితం వేసినవి. మధ్యలో గాడులు (గాడి) పడి బద్ధలయినవి. ప్యాచ్ వర్కులు చేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

104/768- 45వ డివిజన్ లోని సితార ఎదురుగా వున్న కొండ నుండి కబేళా దాకా వున్న కొండ పై నుండి డ్రైన్ వాటర్ క్రింద వచ్చి రోడ్లపై చిన్న కాలువలు పూర్తిగా మునిగిపోవడం చెత్త మొత్తం ఒక్క దగ్గర చేరడం జరుగుతుంది. కావున పై నుంచి వచ్చే డ్రైన్ వాటర్ క్రింద వున్న మెయిన్ డ్రైన్ లో కలిసే విధంగా డ్రైన్ లను ఏర్పాటు చేయవలసినదిగాను మరియు వున్న డ్రైన్ లు డీ సిల్టింగ్ చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

105/769- 45వ డివిజన్ లో సొరంగం ఇరుప్రక్కల కొండ పై వున్న చెట్లను పూర్తిగా తొలగించి వాటికి గతంలో మెస్ లు వేయుటకు గాను 43 లక్షలు మరొక ప్రక్కన 43 లక్షలు కేటాయించారు. కానీ, అక్కడ పని పూర్తి చేయలేదు. కావున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలని వెంటనే కొండపై చెట్లను కొట్టివేసి ఇరుప్రక్కలా మెష్ లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

106/770- 45వ డివిజన్ లో ఇంతవరకు శానిటరీ ఆఫీస్, సచివాలయం లేకపోవడం వలన వాటిని ప్రజలకు కట్టించిన G+3 అపార్టుమెంటు లలో నిర్వహించడం జరుగుతుంది. కావున, కబేళా సెంటర్ లో వున్న పాత కమ్యూనిటీ హాల్ ను బాగు చేసి క్రింద ప్రక్క షాపులు పై భాగంలో శానిటరీ ఆఫీస్, సచివాలయం ఏర్పాటు చేసుకోవచ్చును. కావున కమ్యూనిటీ హాల్ ని పాత దాన్ని కూల్చి వేసి క్రొత్తగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

107/771- 43వ డివిజన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డు కాలనీ HIG Dr.No.76-1-297 to 76-1-336 వరకు గల వీధికి "శానం ప్రభాకర రావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

108/772- 43వ డివిజన్ పరిధిలో గల HB కాలనీ HIG పరిధిలో గల HIG-284 నుండి HIG-296 వరకు గల వీధికి "పొట్లూరి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

109/773- 2021 to 2026 లో 43వ డివిజన్ పరిధిలో కౌన్సిల్ నందు తీర్మానించిన వీధి పేర్లు (Street Names) ను తక్షణమే ఆయా వీధులకు డోర్ నెంబర్లతో సహా వీధి పేర్లు (Name Boards) కౌన్సిల్ తీర్మానము నెంబరుతో సహా వీధికి ఇరువైపులా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

110/774- 43వ డివిజన్ పరిధిలో గల 2021 నుండి 2026 వరకు కౌన్సిల్ నందు ఆమోదము పొందిన అభివృద్ధి పనులు అన్నియు సత్వరమే పూర్తి చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని మరియు డివిజన్ పరిధిలో ఆమోదము పొందిన Bypass Road culvert, Out fall drain పనులు కూడా సత్వరమే చేపట్టాలని ప్రతిపాదిస్తున్నాను.

111/775- 43వ డివిజన్ పరిధిలో గల నులకపేట వర్షం వచ్చినపుడు మెయిన్ రోడ్డు మరియు అడ్డ రోడ్డు 2 రోడ్లు వరద నీటితో నులకపేట మునిగిపోతుంది. వెంటనే నులకపేట లో ఉన్న ఆ రెండు రోడ్లను వేయగలరని ప్రతిపాదిస్తున్నాను.

112/776- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ పార్కు ప్రహరీ గోడ ఎత్తు పెంచి మరియు ముళ్ళ తీగతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. దీనివలన రాత్రి సమయము నందు ఆకతాయిలు ప్రహరీ గోడ దూకి లోపలికి వెళ్ళకుండా ఉండుటకు అవకాశం ఉంటుంది.

113/777- 43వ డివిజన్ పరిధిలో గల పార్కు స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించి పార్కు స్థలాలను కాపాడగలరని ప్రతిపాదిస్తున్నాను. పార్కు స్థలాలకు ప్రహరీ గోడ నిర్మించి పార్కు స్థలాలలో బోరు వేసి పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ప్రతిపాదిస్తున్నాను.

114/778- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ పార్కు నందు "Children Park" పరికరాలు ఏర్పాటు చేయగలరని కోరుతున్నాను. Children Park డెవలప్మెంట్ చేయుటకు పార్కులో స్థలము కూడా కలదు. కావున, Children Park అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

115/779- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం డోర్ నెం. 6-13/2-1 నుండి డోర్ నెం.6-13/2-9 వరకు గల వీధి లోని అడ్డ రోడ్డునకు "శ్రీ విఘ్నేశ్వర సాయిబాబా రామాలయం వీధి" గా నామకరణం చేయాలని ప్రతిపాదించడమైనది.

116/780- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం డోర్ నెం. 6-13/1-51 నుండి 6-13/1-69 వరకు గల వీధి లోని అడ్డ రోడ్డునకు "దర్గా రోడ్డు" గా నామకరణం చేయాలని ప్రతిపాదించడమైనది.

117/781- విజయవాడ నగరంలో ఇటీవల వచ్చిన వరద ముంపు వలన పాడైపోయిన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లకు వెంటనే తగిన మరమత్తులు చేపట్టాలని మరియు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ల నుండి వెలువడు కాలుష్యం అరికట్టుటకు పంపింగ్ స్టేషన్ల చుట్టూ పరిసర ప్రాంతాలలో గ్రీనరీ అభివృద్ధి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

118/782- విజయవాడ నగరం వర్షా కాలం ముంపుకు గురి కాకుండా నివారించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

119/783- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన ఆయుర్వేద హాస్పటల్స్ నందు వైద్యాధికారులు రిటైరైన వారి స్థానంలో ఖాళీ పోస్టులలో వైద్యాధికారులను నియమించకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచూ వైద్య సేవలు పొందలేకపోవుచున్నారు.

కావున నగరపాలక సంస్థ ఆయుర్వేద హాస్పటల్స్ నందు ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

120/784- విజయవాడ నగర పరిధిలో ఉన్న అన్ని పార్కుల నిర్వహణ సక్రమంగా కొనసాగించుటకు అవసరమైన అదనపు సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

121/785- భవానీపురం, విద్యాధరాపురం, విజయవాడ రూరల్ మురుగు నీరు ఊర్మిళా సుబ్బారావు నగర్ లో గల అవుట్ ఫాల్ డ్రైన్ మీదుగా వెళ్లి బుడమేరు కాలువలో కలుస్తాయి.

ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్డులో గల అవుట్ ఫాల్ డ్రైన్ పై నుండి మురుగునీరు ప్రక్కన నివసిస్తున్న ఇళ్ళ లోకి మరియు ఖాళీ స్థలము లోకి ప్రవహిస్తుంది. కావున, కాలువ ఎత్తు పెంచాలని ప్రతిపాదిస్తున్నాను.

122/786- గత కౌన్సిల్ లో Public Toilets అంశం పెట్టడం జరిగింది. Toilets నిర్మాణం గురించి స్థలం కూడా చూడటం జరిగింది.

ఇంతవరకు వర్క్స్ మొదలు పెట్టలేదు. చర్చి సెంటర్, స్వాతి సెంటర్, BSNL Office దగ్గర Public Toilets ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేస్తున్నాను.

123/787- 43వ డివిజన్ పరిధిలో గల కనకదుర్గా రెడ్డి కాలనీ లో గల 6 రోడ్లు అడ్డ రోడ్లు బాగా లోతట్టుగా ఉండటం వలన వర్షం వచ్చినపుడు రోడ్లన్నీ జలమవుతున్నాయి. కొత్తగా Sanction చేసి రోడ్లు వేయగలరని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :</u>**

124/788- విజయవాడ అజిత్ సింగ్ నగర్ చెత్త డంపింగ్ ఎదురుగా గల స్థలంలో **"Icon Park"** ఏర్పాటు చేయుటకు గతంలో నిర్ణయించబడినది. కానీ, పార్కు నిర్మాణ పనులు మధ్యలో నిలుపుదల చేయడం వలన అక్కడ బ్లేడ్ బ్యాచ్, గంజాయి సేవించు ఆకతాయిలు నిర్వహించు భయాందోళన చర్యల వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, **Icon Park** నందు వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేసి, గ్రీనరీ మొదలుగునవి అన్నీ పూర్తి స్థాయిలో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసి, అలాగే భద్రత కొరకు వాచ్ మెన్ ను కూడా ఏర్పాటు చేసి వెనువెంటనే వాడకం లోకి తీసుకుని వచ్చుటకు తగు చర్యలు సత్వరమే చేపట్టాలని స్థానికుల కోరిక మేరకు కోరుతూ ప్రతిపాదించడమైనది.

125/789- విజయవాడ నగరంలోని NTR వైద్య విశ్వ విద్యాలయం పాత మరియు న్యూ గవర్నమెంట్ హాస్పటల్స్ వద్దకు పేద, మధ్య తరగతికి చెందిన ప్రజలు ప్రతిరోజు వందలాదిమంది వైద్య సేవలు పొందుటకు వచ్చుచున్నారు. వారు టిఫిన్, భోజనం పొందుటకు ఎక్కువ డబ్బులు ఖర్చు చేయవలసి వస్తున్నది.

కావున, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న "అన్నా క్యాంటీన్స్" ను పాత మరియు న్యూ గవర్నమెంట్ హాస్పటల్స్ వద్ద ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

126/790- 7వ డివిజన్ లోని మొగల్రాజపురం ఏరియా లోని స్థానికంగా నివాసముంటూ కురగంటి మేషక్ గారు ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొని స్థానిక ప్రజలకు ఎంతో సేవ చేసినారు. కావున డివిజన్ ప్రజల కోరిక మేరకు Dr.No.32-12-14/A నుండి Dr.No.32-24-5 వరకు ఉన్నటువంటి వీధి నకు "కురగంటి మేషక్ గారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, గౌ. డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు :</u>**

127/791- 58వ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ 4వ లైన్ Dr.No.43-106-5 to 43-106/1-56/1 మరియు 43-106/1-43/3 to 43-106/1-18A/A గల వీధికి స్థానిక ప్రజల కోరిక మేరకు "తాడి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

128/792- 58వ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్, ఆంధ్రప్రభ కాలనీ ఎదురుగా గల ప్రాంతమునకు "సిద్ధార్థ నగర్" గా నామకరణం చేయుటకు స్థానికులు మరియు స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ వారి కోరియున్నారు.

కావున, నందమూరి నగర్ ప్రాంతములో గల Dr.No.43-106-1/122B, 43-106/1-58H/11, 43-106/1-49 మరియు 43-106/1-58A/8 సరిహద్దుల మధ్యన గల ప్రాంతమునకు "సిద్ధార్థ నగర్" గా నామకరణం చేయాలని ప్రతిపాదిస్తున్నాను.
(దీనితో పాటుగా స్థానిక ప్రజల సంతకాలతో కూడిన అర్జీని జత చేయడమైనది.)

**<u>శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన :</u>**

129/793- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో Roads వెడల్పు చేయుటకు స్థల సేకరణ చేసిన స్థల యజమానులకు వెంటనే ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా త్వరితగతిన TDR Bonds ను ఇప్పించవలసినదిగా మరియు ఇప్పటికే ఇచ్చిన TDR Bonds యొక్క Online Registration వగైరా పనులను ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

130/794- 33వ డివిజన్ పరిధిలో ఉన్న శివరావు వీధి G.S.రాజు రోడ్డు సిమెంట్ ఫ్యాక్టరీ జంక్షన్ లో గల VMC ల్యాండ్ లో సుప్రసిద్ధ గాన గంధర్వులు తెలుగు జాతి ముద్దు బిడ్డ ప్రపంచంలో గర్వించదగ్గ గాయకులు దివంగత శ్రీ S.P.బాలసుబ్రహ్మణ్యం గారి విగ్రహం పెట్టవలసినదిగా స్థానిక ప్రజలు అందరు కలిసి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఆ లేఖను ఈ ప్రతిపాదనతో జత చేయుచున్నాను. కావున, ఆ జంక్షన్ నందు G.S.రాజు రోడ్డు & సిమెంట్ ఫ్యాక్టరీ కి వెళ్ళే వంతెన సమీపంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గాయకులు శ్రీ S.P.బాలసుబ్రహ్మణ్యం గారి విగ్రహం వారి స్వంత నిధులతో నిర్మించడానికి ముందుకు రావడం జరిగింది. కావున, అక్కడ విగ్రహం పెట్టడానికి అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

131/795- 7వ డివిజన్ లో బందుల దొడ్డి సర్కిల్ మొగల్రాజపురం నందు స్థానికంగా నివాసం ఉంటూ పరసా జాన్ గారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు. కావున, Dr.No.32-13-14 నుండి Dr.No.32-13-8/1 సమీపంలో ఉన్న (బందుల దొడ్డి) సర్కిల్ నకు "పరసా జాన్ సమాఖ్య సర్కిల్" గా నామకరణం చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

132/796- 7వ డివిజన్ లో మొగల్రాజపురం నందు కీ.శే.మంగళగిరి అరుణాచల దాసు గారు గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటూ డివిజన్ ప్రజలకు సేవ చేసినందుకు గుర్తుగా స్థానిక ప్రజల కోరిక మేరకు Dr.No.32-23-7/2 నుండి Dr.No.32-24-6 వరకు ఉన్నటువంటి రోడ్డునకు "కీ.శే. మంగళగిరి అరుణాచల దాసు గారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

133/797- 7వ డివిజన్ లో మొగల్రాజాపురం నందు కీ.శే. పరిమి జోసఫ్ గారు స్థానికంగా నివాసం ఉండి ప్రజలకు ఎంతో సేవ చేసినారు. స్థానికుల కోరిక మేరకు Dr.No.32-11-315 నుండి Dr.No.32-10/2-2 వరకు ఉన్నటువంటి రోడ్డుకు "కీ.శే. పరిమి జోసఫ్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

134/798- 7వ డివిజన్ లో మొగల్రాజపురం నందు దోమకొండ రత్నం గారు స్థానికంగా నివాసం ఉండి స్థానిక అభివృద్ధి కార్యక్రమంలలో పాల్గొని ఎంతో సేవ చేసినారు. కావున, Dr.No.32-25-1/3 నుండి Dr.No.32-25-11/D వరకు ఉన్నటువంటి వీధికి "కీ.శే. దోమకొండ రత్నం గారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :**

135/799- ప్రస్తుత పాలక పక్షం గడువు ఈ నెల 18వ తేదీతో ముగియనుంది. గడచినా ఐదేళ్ళ కాలంగా నగరంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, శాసన సభ్యులు నగారాభివృద్ధికి ఇప్పటివరకు ప్రతిపాదించిన కోట్ల రూపాయల విలువైన పనుల ప్రతిపాదనలను అమలు చేసేందుకు వీలుగాను, ప్రజల సమస్యలు మౌళిక వసతుల కల్పనల ఇబ్బందులను పరిష్కరించుటకు అనువుగాను స్థానిక సమస్యలు, అభివృద్ధి పనుల ప్రతిపాదనలను యధావిధిగా ప్రజలు తమ దృష్టికి తెచ్చిన పక్షంలో వాటిని తాము శాసన సభ్యుల ద్వారా నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చి, యధావిధిగా కొనసాగించేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు అనువుగా ఈ ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ బాలి గోవింద్, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

136/800- 36వ డివిజన్, మున్నలూరి వారి వీధి, రాజ్ థియేటర్ ఎదురు రోడ్డు వద్ద షుమారు 30 సంవత్సరములు పైనే నివసించుచున్నారనియూ, వారందరూ నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటి పన్నులు, నీటి పన్నులు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించుచున్నారు. ప్రస్తుతం మున్నలూరి వారి రోడ్డు పూర్తిగా పాడైపోయినదనియూ, దానివలన స్థానిక ప్రజలకు రాకపోకలకు మరియు వాహన చోదకులకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని తెలియజేసియున్నారు.

కావున, స్థానిక ప్రజల యొక్క కోరిక మేరకు మున్నలూరి వారి వీధిని పరిశీలించి తక్షణమే రోడ్డును వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :**

137/801- గాంధీ నగర్ 36వ డివిజన్ నందు గల కందుకూరి కళ్యాణ మండపం ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఈ కళ్యాణ మండపం వలన మునిసిపల్ కార్పోరేషన్ కి ఆదాయం చూపించే కళ్యాణ మండపం పేద, మధ్య తరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చులో ఫంక్షన్స్ చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. కాబట్టి కళ్యాణమండపం రీ-మోడలింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసినదిగాను, మండపమునకు సీలింగ్, ఫ్లోరింగ్, మురుగుదొడ్లు మరియు విద్యుద్దీకరణ మొత్తం కూడా రిపేర్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన :**

138/802- 3వ డివిజన్ పరిధిలో బైబులు స్కూల్ ఏరియా లోని 3వ క్రాస్ రోడ్డుకు ఏ పేరు లేనందున సదరు ప్రాంత ప్రజలు From Dr.No.48-8-11/6 to 48-8-5/1 గల వీధికి "వేమవరపు నారాయణ మూర్తి వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరినందున సదరు ప్రాంత వాసిగా ప్రతిపాదించుచూ ఆమోదించవలసినదిగా కోరుచున్నాను. సదరు వీధి లోని వారల సంతకములతో కూడిన కాపీని జత పరచుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :**

139/803- విజయవాడ నగరంలో ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వాణిజ్య అవసరాలకు వచ్చే ప్రయాణీకుల అవసరార్థం ప్రధాన ముఖ్య వ్యాపార, జన సంచార కేంద్రాల ప్రాంతాలలో వేసవి చలివేంద్రాలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

140/804- విజయవాడ నగరంలో వివిధ డివిజన్ల యందు మంజూరు చేయబడిన అభివృద్ధి పనులు నిర్మాణాలు ప్రారంభించకుండా ఆగిపోయిన పనులను వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

141/805- విజయవాడ నగరంలో కొండ ప్రాంతంలో ప్రధానమైన రహదారి ఎక్కువగా మెట్ల మార్గాలలో ప్రజలు వెళ్ళుటకు తీవ్ర ప్రయాసలు పడుచున్నారు. కావున, కొండ ప్రాంతం ఉన్న డివిజన్ల యందు మెట్లు ఎక్కువగా ఉన్న ప్రధాన రహదారి మెట్లకు సైడ్ భాగంలో స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**దిి.11-03-2026 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

142/806- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో 64 శానిటరీ డివిజన్లు, మరియు 6 మలేరియా డివిజన్ల నందు పారిశుధ్య విధుల నిర్వహణ కొరకు, VAS SECTION నందు విధులు నిర్వహించుటకు మరియు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరురోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర మరియు ఫ్లైఓవర్స్ను 24 X 7 వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్స్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకుగాను 3454 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లను మరియు 24మంది వాచ్-మెన్ లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్ ఫూల్స్, వి.యం.సి హాస్పిటల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ వారి బంగ్లాలలో వాచ్ మెన్ లు 24 మందికి మొత్తము ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ (APCOS) ద్వారా నియమితులైన 3478 (3454 + 24) మందిని ప్రతి సంవత్సరం కౌన్సిల్ తీర్మానము అనుసరించి ఒక సంవత్సరం పాటు కొనసాగించడం జరుగుచున్నది. గత సంవత్సరము కౌన్సిల్ తీర్మానము నెం.MC/2024-25/190, తేది.25-03-2025 ప్రకారము వారి యొక్క సేవలను ఒక సంవత్సరము పాటు అనగా దిి.01-04-2025 నుండి 31-03-2026 వరకు పొడిగించడం జరిగినది. APCOS ద్వారా ప్రజారోగ్య విభాగము నందు నియమితులైన 3478 మంది ఔట్సోర్సింగ్ వర్కర్ల కాలపరిమితి దిి:31-03-2026 తో ముగియుచున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.36, తేది.01-03-2024 ప్రకారము, పారిశుధ్య విధులు నిర్వహించు APCOS పబ్లిక్ హెల్త్ వర్కర్లను Clean Environment వర్కర్లుగా వారి హోదా ను మార్పు చేయడంతో పాటు సదరు G.O. నందు Catergory-II లో చూపబడిన పబ్లిక్ హెల్త్ వర్కర్లు (Clean Environment) కు వేతనములను నెలకు రూ.15,000/- నుండి రూ.21,000/-నకు పెంపుదలచేసియున్నారు. సదరు G.O. ప్రకారం విజయవాడ నగర పాలక సంస్థ, ప్రజారోగ్య శాఖ నందు పనిచేయుచున్న 3454 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లు (Clean Environment)కు ది.01-04-2024 నుండి నెలకు రూ.21,000/-కు చొప్పున చెల్లించడం జరుగుచున్నది. మరియు ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.124, తేది.21-07-2025 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్ ఫూల్స్, వి.యం.సి హాస్పిటల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ వారి బంగ్లాలలో వాచ్ మెన్ లుగా పనిచేయుచున్న 24 మందికి వేతనము నెలకు రూ.18,500/- చొప్పున చెల్లించడం జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ APCOS ద్వారా నియామకము చేయబడిన 3454 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు (Clean Environment Workers) మరియు వాచ్ మెన్ లు 24 మందికి APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI-3.25% + EPF-13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 3454 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు (Clean Environment Workers) మరియు వాచ్ మెన్ లు 24 మందికి కాల పరిమితి మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి ది.31-03-2027వరకు పారిశుధ్య విధులను నిర్వహించుటను మరియు వాచ్ మెన్ విధులను నిర్వహించి కొనసాగించుటకుగాను అందుకు అగు వ్యయము 2026-2027 ఆర్థిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.135 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి సదరు వేతనములను చెల్లించుటకు అనుమతి కోరుచూ, కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.F15-101773/2023, E-30681)

143/807- శ్రీ కలపాల అంబేద్కర్, 5వ డివిజన్ మెంబరు గారి ప్రతిపాదనగా 36వ డివిజన్ నందు రైల్వేస్టేషన్ కు వెళ్ళే మార్గంలో గల ఏలూరు లాకులు సెంటర్ నందు ఉన్న సెంట్రల్ డివైడర్ లో సిని హీరో శోభన్ బాబు విగ్రహం వెనుక పక్కన స్వాతంత్ర సమరయోధురాలు "శ్రీమతి చిట్యాల ఐలమ్మ' (చాకలి ఐలమ్మ) గారి విగ్రహం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించియున్నారు. అందుపై క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటి వారి తీర్మానము నెంబరు: 41, తేది:24-05-2022 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానము చేసియున్నారు.

36వ డివిజన్ నందు రైల్వేస్టేషన్ కు వెళ్ళే మార్గంలో గల ఏలూరు లాకులు సెంటర్ నందు ఉన్న సెంట్రల్ డివైడర్ లో సిని హీరో శోభన్ బాబు విగ్రహం వెనుక పక్కన స్వాతంత్ర సమరయోధురాలు "శ్రీమతి చిట్యాల ఐలమ్మ" గారి విగ్రహము ఏర్పాటు చేయుటపై గౌరవ సుప్రీంకోర్టు వారి ఉత్తర్వులు S.L.P. (C) No.8519/2006, తేది.18-1-2013 ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారు జారీ చేసిన G.O.Ms.No.18, తేది.18-2-2013 ఉత్తర్వులు మరియు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎ.పి., వారు జారీ చేసిన సర్క్యులర్ Roc.No.21030/259/ 2025/G, తేది.8-6-2025 నందు పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో విగ్రహాలు /స్మారక చిహ్నాలు ఏర్పాటు విషయంలో రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారి G.O.Ms.No.55, తేది.8-4-2003 మరియు G.O.Ms.No.18, తేది.18-2-2013ల నందు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ పబ్లిక్ ప్రదేశములు/రోడ్లలో గల అనధికార విగ్రహములు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్ లు వెంటనే తొలగించుటకు తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించినందున మరియు ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, ఫుట్‌పాత్‌లు మరియు ఇతర ప్రజావినియోగ ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు

చేయడానికి అనుమతి ఇవ్వబడదను విషయమును తెలియజేయుచూ గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G4-124125/2023 E No.118423)

144/808- శ్రీ బాపతి కోటి రెడ్డి, గౌరవ 43వ డివిజన్ కార్పొరేటర్ గారు 43వ డివిజన్ ప్రాంతములో అందరికి సుపరిచితుడు, మంచి మనిషిగా ప్రజలందరికి అందుబాటులో ఉంటున్న వ్యక్తి గౌరవనీయులు హుస్సేన్ దుర్వేసులు గారి పేరును గొల్లపూడి బైపాస్ అడ్డరోడ్డు అనగా అట్కిన్సన్ హై స్కూల్ రోడ్డు నుండి కబేళా సెంటర్ వరకు గల రోడ్డునకు "హుస్సేన్ దుర్వేసుల" రోడ్డుగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించి యున్నారు. అందుపై, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెంబరు.65, తేది:08-08-2022 ద్వారా టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారి నుండి ఆఫీసు రిమార్కులు కోరుచూ తీర్మానము చేసియున్నారు.

అందుపై, ఈ కార్యాలయ టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారం, సదరు గొల్లపూడి బైపాస్ అడ్డ రోడ్డు అనగా అట్కిన్సన్ హై స్కూలు నుండి కబేళా సెంటర్ వరకు గల రోడ్డును అట్కిన్సన్ స్కూలు రోడ్డుగా పిలువబడుచున్నదనియు మరియు సదరు రోడ్డు గొల్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నదని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G4-107910/2024)

145/809- శ్రీ బాలి గోవింద్, 36వ డివిజన్ మెంబరు గారు 36వ డివిజన్ నందు రైల్వేస్టేషన్ కు వెళ్ళే మార్గంలో గల ఏలూరు లాకులు సెంటర్ నందు ఉన్న సెంట్రల్ డివైడర్ లో సిని హీరో శోభన్ బాబు విగ్రహం వెనుక పక్కన 'శ్రీమతి చిట్యాల ఐలమ్మ" (చాకలి ఐలమ్మ) గారి విగ్రహం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించియున్నారు. అందుపై క్రీడలు మరియ మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెంబరు: 43, తేది:24-05-2022 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానము చేసియున్నారు.

అందుపై ఈ కార్యాలయ టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము, గౌరవ సుప్రీంకోర్టు వారి ఉత్తర్వులు S.L.P. (C) No.8519/2006, తేది.18-1-2013 ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారు జారీ చేసిన G.O.Ms.No.18, తేది.18-2-2013 ఉత్తర్వులు మరియు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎ.పి., వారు జారీ చేసిన సర్క్యులర్ Roc.No.21030/259/2025/G, తేది.8-6-2025 నందు పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో విగ్రహాలు /స్మారక చిహ్నాలు ఏర్పాటు విషయంలో రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారి G.O.Ms.No.55, తేది.8-4-2003 మరియు G.O.Ms.No.18, తేది.18-2-2013ల నందు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ పబ్లిక్ ప్రదేశములు/రోడ్లలో గల అనధికార విగ్రహములు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్ లు వెంటనే తొలగించుటకు తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించినందున మరియు ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, ఫుట్‌పాత్‌లు మరియు ఇతర ప్రజావినియోగ ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వబడదను విషయమును తెలియజేయుచూ గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G4-124125/2023 E No.118413)

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Addl.Agenda_U/s.88K_Dt.11-03-2026**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

146/810- శ్రీ బుల్లా విజయకుమార్, 49వ డివిజన్ కార్పొరేటర్ గారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో, పశ్చిమ నియోజకవర్గం నందలి పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం అందించుటకుగాను ఫుడ్ కోర్టులు ఏర్పాటు కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 53వ డివిజన్ లోని దావాల రాజారావు వెజిటబుల్ మార్కెట్ మరియు 54వ డివిజన్ లోని సచివాలయము, గ్రౌండ్ ఫ్లోర్ ఖాళీగా వున్నవని మా పరిశీలనలో గుర్తించడమైనదని, సదరు పై తెలిపిన ప్రదేశము నందు **"సుజనా ఆలంబన"** అను పేరుతో నామమాత్రపు ధరలతో పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సదుపాయం మరియు సదరు ప్రదేశములకు రాలేని వారికి డోర్ స్టెప్స్ సర్వీస్ ద్వారా వారికి అందించుటకు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుటకు పై తెలిపిన ప్రదేశములు మార్కెట్ వాల్యూ ప్రకారము అద్దెలు నిర్ణయించి, నామినేషన్ పద్ధతిపై లీజుకు సుజనా ఫౌండేషన్ వారికి ఇవ్వవలసినదిగా చేసిన ప్రతిపాదన పై ఆఫీసు రిమార్కులు కోరిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2025-2026/457, Dt.10-12-2025ను చదవడమైనది.

అందుపై తెలియజేయునదేమనగా, 54వ డివిజన్‌లో నిర్మించిన సచివాలయం భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ నిర్మాణం ఖాళీగా ఉన్నదని మరియు మొదటి అంతస్తులో వార్డు సచివాలయాలు నెం.174 & 186లు ఉన్నవని, మరియు 53వ డివిజన్‌లోని దావాల రాజారావు కూరగాయల మార్కెట్‌లోని 85 ప్లాట్‌ఫారమ్‌లలో లీజుదారులు వ్యాపారం చేయనందున, అదేవిధముగా అద్దె బకాయిలు చెల్లించనందున దావాల రాజారావు కూరగాయల మార్కెట్ ప్లాట్‌ఫారమ్‌ల లీజులను ది.05-02-2026న రద్దు పరచుచూ లీజుదారులకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. తద్వారా దావాల రాజారావు కూరగాయల మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా వున్నది.

సెక్షన్ 148 (2) కింద బహిరంగ వేలం ద్వారా కాకుండా ఆస్తిని లీజుకు ఇచ్చే అధికారం కమిషనరు వారికి ఉంటుంది. ఇది అసాధారణమైన సందర్భాలలో చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి లేదా సామాజిక లక్ష్యాలను సాధించడానికి రాయితీ అవసరమయ్యే సమాజాన్ని ప్రోత్సహించడానికి మాత్రమే ఉంటుంది కానీ అతను ప్రైవేట్ వ్యక్తుల కోసం వ్యాపార ప్రాంగణాన్ని లీజుకు ఇవ్వాలనుకున్నప్పుడు, దానిని బహిరంగ వేలం ద్వారా మాత్రమే లీజుకు ఇవ్వాలి కానీ ఇతరత్రా కాదు. మున్సిపల్ కార్పొరేషన్ ఖర్చుతో ఒక ప్రైవేట్ పార్టీకి ప్రయోజనం చేకూర్చే విధంగా కమిషనర్ / స్టాండింగ్ కమిటీ వ్యవహరించకూడదనేది తప్పనిసరి పరిణామం.

తదుపరి, గౌరవ హైకోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) మునిసిపల్ కార్పొరేషన్స్ కి వర్తించవని ఉత్తర్వులు జారీ చేసినందున, G.O.Ms. No.56, MA&UD Department, Dt.05-02-2011 నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భవన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ లేదా 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించవలసియున్నది.

అందుపై, 53వ డివిజన్‌లోని దావాల రాజారావు కూరగాయల మార్కెట్‌లోని 1,000 చ.అడుగులుకి G.O.Ms.No.56 కు మునుపటి విధానం ప్రకారం నెలవారీ అద్దెను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | కాంప్లెక్స్ పేరు | విస్తీర్ణము చ.అ.లలో | ప్రస్తుత నెలవారీ అద్దె (రూ.లలో). | 33 1/3% పెంపుదల చేయగా, ప్రస్తుత నెలవారీ అద్దె (రూ.లలో). | చుట్టుపక్కల ఉన్న అద్దెలతో లెక్కించగా, ప్రస్తుత నెలవారీ అద్దె (రూ.లలో). | ఆఫీసు వారు నిర్ణయించిన నెలవారీ అద్దె (ఏది ఎక్కువైతే అది – Col. No.5 or 6) (రూ.లలో). |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | దావాల రాజారావు కూరగాయల మార్కెట్ కొంత భాగం | 1,000 | 12,240/- | 16,330/- | 14,000/- | **16,330/-** |

మరియు 54వ డివిజన్‌లో నూతనముగా నిర్మించిన సచివాలయం భవనం నందలి 682 చ.అడుగుల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ నకు G.O.Ms.No.21, MA & UD (J2) విభాగం, తేది.18-01-2013 ప్రకారం నెలవారీ అద్దెను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | కాంప్లెక్స్ పేరు | విస్తీర్ణము చ.అ.లలో | G.O.Ms.No.21 (కొత్త బిల్డింగ్ లకు) ప్రకారం, లెక్కించిన నెలవారీ అద్దె (రూ.లలో). |
|---|---|---|---|
| **1** | **2** | **3** | **5** |
| 1 | 54వ డివిజన్‌లో నూతనముగా నిర్మించిన సచివాలయం భవనం నందలి గ్రౌండ్ ఫ్లోర్ | 682 | 17,679/- |

పై పట్టికలలో తెలియజేసిన రెండు ప్రదేశములలో నెలవారీ అద్దెలను అమలులో వున్న GST @ 18%తో కలిపి చెల్లించు షరతుపై మరియు సెక్షన్ 148 (2) ప్రకారము లీజును ఒక సంవత్సర కాలమునకు "సుజనా ఆలంబన" అను పేరుతో నామమాత్రపు ధరలతో పేద ప్రజలకు, నిరాశ్రయులకు, వికలాంగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సదుపాయం మరియు సదరు ప్రదేశములకు రాలేని వారికి డోర్ స్టెప్స్ సర్వీస్ ద్వారా వారికి అందించుటకు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుటకు లీజుకు కేటాయించు విషయమై సుజనా ఫౌండేషన్ వారికి ఇచ్చు విషయమునకు సంబంధించి, ఆఫీసు వారి రిమార్కులను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.N1-102514/2026 – E.No.116672)

**<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి YSRCP ఫ్లోర్ లీడర్ గారైన శ్రీ వెంకట సత్యనారాయణ గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి ఉద్దంటి సునీత, 2) శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, 3) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి & 4) శ్రీమతి పుప్పాల నరస కుమారి గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:</u>**

147/811- విజయవాడ నగర పరిధిలో గల శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ లో రోడ్డు నెం.7 వీధికి **"గుంటుపల్లి వారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 1వ డివిజన్ కార్పోరేటర్ గారైన శ్రీమతి ఉద్దంటి సునీత గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) అలంపూరు విజయవలక్ష్మి, 2) శ్రీమతి రహమతున్నీసా, 3) శ్రీమతి Md. రెహనా నాహిద్ & 4) శ్రీమతి పుప్పాల నరస కుమారి గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:</u>**

148/812- 1వ డివిజన్ పరిధిలో గుణదల ఏలూరు రోడ్డు దేవినేని రాజశేఖర్ (నెహ్రు) గారి విగ్రహం దగ్గర Dr.No.49-1-40 నుండి మురళీ విగ్రహం వరకు ఉన్న వీధికి శ్రీమతి "ఉద్దంటి సునీత సురేష్ మార్గ్" గా నామకరణం చేయవలసినదిగా స్థానికుల ప్రజల అభ్యర్ధన మేరకు సదరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

గత 5 సం.లుగా స్థానిక ప్రజలకు అనుగుణంగా అనేక అభివృద్ధి సేవలకు గుర్తుగా సదరు పేరును ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 6వ డివిజన్ కార్పోరేటర్ గారైన శ్రీ వియ్యపు అమర్ నాథ్ గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి పుప్పాల నరస కుమారి , 2) శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, 3) శ్రీమతి రహమతున్నీసా, 4) శ్రీమతి ఉద్దంటి సునీత 5) శ్రీమతి Md. రెహనా నాహిద్ & 6) శ్రీమతి అలంపూరు గావిజయలక్ష్మి గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:</u>**

149/813- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మా ఆర్డ్స్ కి చెందిన అనధికార హోర్డింగ్ లు, LED Screen లు, హోర్డింగ్ లు రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**తేది: 11-03-2026 బుధవారం ఉదయం గం.10-30 ని.లకు**
**జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు**
**తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| **1)** | **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, మేయరు మరియు సభాధ్యక్షులు.** | 34) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల |
| 2) | శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు. | 35) | శ్రీ మండేపూడి ఛటర్జీ |
| 3) | శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు. | 36) | శ్రీమతి షేక్ రెహమతున్నీసా |
| 4) | శ్రీమతి ఉద్దంటి సునీత | 37) | శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి | 38) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 39) | శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ |
| 7) | శ్రీ జాస్తి సాంబశివ రావు | 40) | శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి |
| 8) | శ్రీ కలపాల అంబేద్కర్ | 41) | శ్రీ బాపటి కోటిరెడ్డి |
| 9) | శ్రీ వియ్యపు అమర్ నాథ్ | 42) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 10) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 43) | శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య |
| 11) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 44) | అత్తలూరి ఆదిలక్ష్మి |
| 12) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 45) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 13) | శ్రీమతి దేవినేని అపర్ణ | 46) | శ్రీ బోయి సత్యబాబు |
| 14) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 47) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 15) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 48) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 16) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 49) | శ్రీ మహాదేవు అప్పాజీ రావు |
| 17) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 50) | శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్ |
| 18) | శ్రీ వెంకట సత్యనారాయణ | 51) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు |
| 19) | శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్ | 52) | శ్రీ యలకల చలపతి రావు |
| 20) | శ్రీ అడపా శేషగిరి | 53) | శ్రీమతి ఇసరపు దేవి |
| 21) | శ్రీమతి పుప్పాల నరస కుమారి | 54) | శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా |
| 22) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 55) | శ్రీమతి కంచి దుర్గ |
| 23) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 56) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 24) | శ్రీమతి కుక్కల అనిత | 57) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 25) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 58) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 26) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | 59) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 27) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | | |
| 28) | శ్రీమతి వీరమాచనేని లలిత | | **కో-ఆప్టెడ్ మెంబర్లు:** |
| 29) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 30) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి | 2) | శ్రీ ముసునూరు సుబ్బారావు |
| 31) | శ్రీమతి పెనుమత్స శిరీష | 3) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 32) | శ్రీ చన్నగిరి రామమోహన రావు | 4) | శ్రీమతి జి.సుభాషిణి |
| 33) | శ్రీ వల్లూరి నాగ దుర్గ సాయి సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి) | | |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

**<u>తీర్మానములు :</u>**

| వరుస నెంబరు / తీర్మానము నెంబరు | తీ ర్మా న ము |
|---|---|
| 1 / 665 | కౌన్సిల్ తీర్మానము నెం.554 ను సవరించుచూ మిగిలిన అంశములన్నియు యదావిధిగా ధృవీకరించడమైనది.<br>**<u>1) 554వ తీర్మానమునకు సవరణ:</u>** ది.20-09-2003 తేదిన గల ట్రాఫిక్, స్పోర్ట్స్, క్రీడా సౌకర్యములు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటి తీర్మానము నెం.24 మరియు ది.25-02-2004 తేదిన గల కౌన్సిల్ తీర్మానము నెం.487 నందు "**వెల్లంకి రామయ్య రోడ్డు**" గా నామకరణం చేసియునందున సదరు ఆమోదించిన **ప్రతిపాదనను తిరస్కరించడమైనది.**<br><br>**<u>2) 569వ తీర్మానమునకు సంబంధించి</u>** శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోట్" ను సమర్పించియున్నారు:<br>"ది.21-02-2026న జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము ఎజెండా ప్రతిపాదనను అంశం 74/569 నందు 50వ డివిజన్ డోర్ నెంబరు 7-4-2 to 7-4-10 వరకు మరియు డోర్ నెం.7-4-91 to 7-4-47 వరకు ఉన్న వీధికి నగరపాలక సంస్థ 29-7-2007న ఆమోదించబడిన గెజిట్ నోటిఫికేషన్ నందు సదరు వీధికి సాయిబాబా వీధిగా నమోదు చేయబడి ఉన్నప్పటికీ కౌన్సిల్ ప్రతిపాదన 74/569 ద్వారా పై తెలిపిన వీధికి బంకా లక్ష్మీ కాంతమ్మ వీధిగా నామకరణం చేయుట చెల్లదని సదరు పై తెల్పిన వీధికి "సాయి బాబా వీధి" గా నామకరణం కొనసాగించాలని డిసెంట్ నోట్ ద్వారా తీర్మానమును కౌన్సిల్ రికార్డ్స్ నందు రికార్డు చేయాలని తీర్మానించడమైనది."<br>**పై డిసెంట్ నోటును రికార్డు చేయడమైనది** |
| 2 / 666 | ప్రశ్నలు – జవాబులు. |
| 3 / 667 | ఆమోదించడమైనది. |
| 4 / 668 | ఆమోదించడమైనది. |
| 5 / 669 | ఆమోదించడమైనది. |
| 6 / 670 | ఆమోదించడమైనది. |
| 7 / 671 | ఆమోదించడమైనది. |
| 8 / 672 | ఆమోదించడమైనది. |
| 9 / 673 | ఆమోదించడమైనది. |
| 10 / 674 | ఆమోదించడమైనది. |
| 11 / 675 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 12 / 676 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 13 / 677 | ఆమోదించడమైనది. |
| 14 / 678 | ఆమోదించడమైనది. |
| 15 / 679 | ఆమోదించడమైనది. |
| 16 / 680 | ఆమోదించడమైనది. |
| 17 / 681 | ఆమోదించడమైనది. |
| 18 / 682 | స్థానిక ప్రజల అభ్యర్థనపై కమ్యూనిటీ హాలు కమిటీలో నలుగురిని సభ్యులుగా స్థానికులను చేర్చి 50% రాయితీ ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది. |
| 19 / 683 | ఆమోదించడమైనది. |
| 20 / 684 | ఆమోదించడమైనది. |
| 21 / 685 | ఆమోదించడమైనది. |
| 22 / 686 | ఆమోదించడమైనది. |
| 23 / 687 | ఆమోదించడమైనది. |
| 24 / 688 | ఆమోదించడమైనది. |
| 25 / 689 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 26 / 690 | ఆమోదించడమైనది. |
| 27 / 691 | ఆమోదించడమైనది. |
| 28 / 692 | ఆమోదించడమైనది. |
| 29 / 693 | ఇరిగేషన్ ఖాళీ స్థలంలో శానిటరీ కార్యాలయం ఏర్పాటు చేసుకొనుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి కేటాయించవలసినదిగా ఇరిగేషన్ శాఖ వారిని కోరుటకు తీర్మానించడమైనది. |
| 30 / 694 | ఆమోదించడమైనది. |
| 31 / 695 | ఆమోదించడమైనది. |
| 32 / 696 | ఆమోదించడమైనది. |
| 33 / 697 | ఆమోదించడమైనది. |
| 34 / 698 | ఆమోదించడమైనది. |
| 35 / 699 | ఆమోదించడమైనది. |
| 36 / 700 | సదరు పార్కును ప్రస్తుత డిప్యూటీ మేయరు గారు స్థానిక పెద్దల ప్రోత్సాహముతో అభివృద్ధిపరిచి రీడింగ్ రూమ్ కి వచ్చే వారికి ఎండ, వాన తగలకుండా రీడింగ్ రూమ్ ని అభివృద్ధిపరిచినారని తెలియజేయడమైనది. |
| 37 / 701 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 38 / 702 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 39 / 703 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 40 / 704 | ఆమోదించడమైనది. |
| 41 / 705 | ఆమోదించడమైనది. |
| 42 / 706 & 45 / 709 | ఆమోదించడమైనది. |
| 43 / 707 | ఆమోదించడమైనది. |
| 44 / 708 | ఆమోదించడమైనది. |
| 46 / 710 | ఆమోదించడమైనది. |
| 47 / 711 | ఆమోదించడమైనది. |
| 48 / 712 | ఆమోదించడమైనది. |
| 49 / 713 | ఆమోదించడమైనది. |
| 50 / 714 | ఆమోదించడమైనది. |
| 51 / 715 | ఆమోదించడమైనది. |
| 52 / 716 | ఆమోదించడమైనది. |
| 53 / 717 | ఆమోదించడమైనది. |
| 54 / 718 | ఆమోదించడమైనది. |
| 55 / 719 | ఆమోదించడమైనది. |
| 56 / 720 & 100 / 764 | ఆమోదించడమైనది. |
| 57 / 721 | ఆమోదించడమైనది. |
| 58 / 722 | ఆమోదించడమైనది. |
| 59 / 723 | రాష్ట్ర ప్రభుత్వాన్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 60 / 724 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 61 / 725 | రాష్ట్ర ప్రభుత్వాన్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 62 / 726 | ఫుడ్ ఇన్స్పెక్టర్ ల పోస్టు్లు వెంటనే భర్తీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 63 / 727 | ఉద్యోగుల వేతనాల పెండింగ్ బకాయిలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరుటకు తీర్మానించడమైనది. |
| 64 / 728 | ఆమోదించడమైనది. |
| 65 / 729 | ఆమోదించడమైనది. |
| 66 / 730 | ఆమోదించడమైనది. |
| 67 / 731 | ఆమోదించడమైనది. |
| **అదనపు ఎజెండా u/s. 88J** | |
| 68 / 732 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 69 / 733 | ఆమోదించడమైనది. |
| 70 / 734 | ఆమోదించడమైనది. |
| 71 / 735 | ఆమోదించడమైనది. |
| 72 / 736 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 73 / 737 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 74 / 738 | ఆమోదించడమైనది. |
| 75 / 739 | ఆమోదించడమైనది. |
| 76 / 740 | ఆమోదించడమైనది. |
| 77 / 741 | డోర్ నెం.7-7-1 నుండి 7-7-78 వరకు ఆమోదించడమైనది. |
| 78 / 742 | ఆమోదించడమైనది. |
| 79 / 743 | ప్రతిపాదన లోని ముగ్గురు కార్మికులను కాంట్రాక్టర్ ద్వారా నియమించి వేతనాలు చెల్లింపు చేయుటకు తీర్మానించడమైనది. |
| 80 / 744 | ఆమోదించడమైనది. |
| 81 / 745 | ఆమోదించడమైనది. |
| 82 / 746 | ఆమోదించడమైనది. |
| 83 / 747 | ఆమోదించడమైనది. |
| 84 / 748 | ఆమోదించడమైనది. |
| 85 / 749 | ఆమోదించడమైనది. |
| 86 / 750 & 89 / 753 | ఆమోదించడమైనది. |
| 87 / 751 | ఆమోదించడమైనది. |
| 88 / 752 | ఆమోదించడమైనది. |
| 90 / 754 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 91 / 755 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 92 / 756 | ఆమోదించడమైనది. |
| 93 / 757 | ఆమోదించడమైనది. |
| 94 / 758 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 95 / 759 | ఆమోదించడమైనది. |
| 96 / 760 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 97 / 761 | ఆమోదిస్తూ, ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 98 / 762 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 99 / 763 | ఆమోదించడమైనది. |
| 101 / 765 & 109 /773 | ఆమోదించడమైనది. |
| 102 / 766 | ఆమోదించడమైనది. |
| 103 / 767 | ఆమోదించడమైనది. |
| 104 / 768 | ఆమోదించడమైనది. |
| 105 / 769 | సత్వరమే చర్యలు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 106 / 770 | పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 107 / 771 | ఆమోదించడమైనది. |
| 108 / 772 | ఆమోదించడమైనది. |
| 110 / 774 | ఆమోదించడమైనది. |
| 111 / 775 | ఆమోదించడమైనది. |
| 112 / 776 | ఆమోదించడమైనది. |
| 113 / 777 | ఆమోదించడమైనది. |
| 114 / 778 | ఆమోదించడమైనది. |
| 115 / 779 | ఆమోదించడమైనది. |
| 116 / 780 | ఆమోదించడమైనది. |
| 117 / 781 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 118 / 782 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 119 / 783 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 120 / 784 | ఆమోదించడమైనది. |
| 121 / 785 | ఆమోదించడమైనది. |
| 122 / 786 | ఆమోదించడమైనది. |
| 123 / 787 | ఆమోదించడమైనది. |
| 124 / 788 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 125 / 789 | రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 126 / 790 | ఆమోదించడమైనది. |
| 127 / 791 | ఆమోదించడమైనది. |
| 128 / 792 | ఆమోదించడమైనది. |
| 129 / 793 | ఆమోదించడమైనది. |
| 130 / 794 | ఆమోదించడమైనది. |
| 131 / 795 | తిరస్కరించడమైనది. |
| 132 / 796 | తిరస్కరించడమైనది. |
| 133 / 797 | తిరస్కరించడమైనది. |
| 134 / 798 | తిరస్కరించడమైనది. |
| 135 / 799 | ప్రతిపాదన స్పష్టంగా లేనందున తిరస్కరించడమైనది. |
| 136 / 800 | ఆమోదించడమైనది. |
| 137 / 801 | తిరస్కరించడమైనది. |
| 138 / 802 | ఆమోదించడమైనది. |
| 139 / 803 | ఆమోదించడమైనది. |
| 140 / 804 | ఆమోదించడమైనది. |
| 141 / 805 | ఆమోదించడమైనది. |
| 142 / 806 | ఆమోదించడమైనది. |
| 143 / 807 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 144 / 808 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 145 / 809 | ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| **అదనపు ఎజెండా u/s. 88K** | |
| 146 / 810 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 147 / 811 | ఆమోదించడమైనది. |
| 148 / 812 | ఆమోదించడమైనది. |
| 149 / 813 | ఆమోదించడమైనది. |

గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.05-00 లకు సమావేశం ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయర్ మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.